DATE: **05-04-2022**   RNI NO : TELTEL/2021/81092   prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 06

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

మంగళవారం   05 ఏప్రిల్, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahababubad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



టీచర్లు, పిల్లలు స్కిల్స్ అప్‌డేట్ చేసుకోవాలి
లేకుంటే వెనకబడి పోతామని గుర్తించాలి

5లో



రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండండి
రాహుల్ గాంధీతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు భేటీ

2లో

## పెట్రో ధరలపై పార్లమెంటులో
# విపక్షాల ఆందోళన

**చర్చకు పట్టుపట్టిన నేతలు.. లోక్‌సభ నుంచివాకౌట్**

- మరుగున పడిన మహిళా బిల్లు
- చర్చకు నోటీస్ ఇచ్చిన టిఎంసి నేత
- 8న ముగియనున్న పార్లమెంట్ సమావేశాలు
- రాజ్యసభ సభ్యులకు బిజెపి విప్ జారీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్4:** రోజు రోజుకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విపక్షాలు ఇవాళ రాజ్యసభలో రగడ సృష్టించాయి. సభా కార్యక్రమాలను అడ్డుకున్నాయి. దీంతో రెండు సార్లు రాజ్యసభను వాయిదా వేశారు. వెల్‌లోకి దూసుకువెళ్లిన విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇస్తామన్నా .. విపక్షాలు చర్చకు పట్టుపట్టాయి. దీంతో 2 గంటల వరకు డిప్యూటీ చైర్మెన్ సస్మిత్ పాత్ర సభను వాయిదా వేశారు. అంతకుముందు ఉదయం రూల్ 267 కింద చర్చ చేపట్టాలని విపక్షాలు ఇచ్చిన తీర్మానాన్ని చైర్మెన్ వెంకయ్య నాయుడు తిరస్కరించారు. ఇక ఇదే పెట్రో అంశంపై ఇవాళ లోక్‌సభలోనూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఇంధన ధరల పెంపును నిరసిస్తూ.. కాంగ్రెస్, టీఎంసీ, శివసేన పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. వెల్‌లోకి దూసుకువెళ్లిన డీఎంకే సభ్యులు నినాదాలతో

- మిగతా 2లో



## రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్
# ఆందోళనలు

- తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ సర్కారు వివక్ష
- ధాన్యం కొనుగోలు బాధ్యత కేంద్రానిదే
- మంత్రి పీయూష్ గోయల్ అబద్దాలు చెబుతున్నారు
- కరీంనగర్ ధర్నాలో మంత్రి గంగుల కమలాకర్
- కేంద్రం దుష్ట రాజకీయాలు చేస్తోంది
- ధాన్యం కొనకుండా డ్రామాలు ఆడుతోంది
- సూర్యాపేట ధర్నాలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి
- కాకులకు కొట్టి గద్దలకు వేస్తున్న కేంద్రం
- ధాన్యం కొనమంటే కొర్రీలు పెడుతున్నారు
- పాలకుర్తి ధర్నాలో మంత్రి ఎర్రబెల్లి

**మండల కేంద్రాల్లో నిరసన దీక్షలు**

**వడ్లను కేంద్రమే కొనుగోలు చేయాలని డిమాండ్**

**కేంద్రంతో అమీతుమీకి సిద్ధమన్న నేతలు**

**తెలంగాణ వ్యతిరేక ప్రభుత్వం బిజెపి అంటూ విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్4:** ధాన్యంకొనుగోళ్లపై కేంద్రవైఖరినిని ఎండగడుతూ టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు శ్రీకరాం చుట్టింది. కేంద్రంతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించింది. వడ్ల కొనుగోళ్ల విషయంలో కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. తెలంగాణ రైతులు పండించిన వడ్లు కొనేదాకా ఉద్యమించడానికి సమాయత్తమైంది. రైతులు పండించిన యాసంగి వడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో సోమవారం టీఆర్ఎస్ నిరసన దీక్షలు చేపట్టింది. ఈ ఆందోళనల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు చేపట్టారు.
కేంద్రం తీరుపై నేతలు మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ రైతులపై కోకట్టిందని పలువురు మంత్రులు ఆరోపించారు. బిజెపికి బుద్ధి చెప్పే రోజు వస్తుందని అన్నారు. మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు,ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి తదితరుల ధర్నాల్లో పాల్గొన్నారు. సోమవారం మండల కేంద్రాల్లో దీక్షలతో మొదలయ్యే పోరాటం 11వ తేదీన ఢిల్లీలో నిర్వహించే దీక్షతో రణ నినాదం చేయనున్నది. వడ్ల కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నదే టిఆర్ఎస్ లక్ష్యమని నేతలు తెలిపారు. తెలంగాణ పండించిన వడ్లు కొనేదాకా ఉద్యమించడానికి సిద్ధమని ప్రకటిం చారు. ఈ మేరకు టీఆర్ఎస్ నేతృత్వంలో ధాన్యం కొనుగోళ్లపై సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఉద్యమం ప్రారంభం అయ్యింది. సోమవారం అన్ని మండల కేంద్రాల్లో నిరసన దీక్షలు చేపట్టారు.

- మిగతా 2లో

# శ్రీలంకకు అండగా నిలవండి

**సాయం అందించి కాపాడండి**

**ప్రధాని మోడీకి విపక్షనేత సాజిత్ ప్రేమదాస వినతి**



**కొలంబో,ఏప్రిల్4:** తమ మాతృభూమిని కాపాడమని, వీలైనంత ఎక్కువ సహాయాన్ని అందించండని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి శ్రీలంక ప్రతిపక్ష నేత సాజిత్ ప్రేమదాస విజ్ఞప్తి చేశారు. శ్రీలంక సంక్షభాన్నిపరిష్కరించడంలో చేయూత ఇవ్వాలనికోరారు. సోమవారం భారత్‌కు చెందిన ఒక జాతీయ మీడియాతో

- మిగతా 2లో

## పాక్ ఆపధర్మ ప్రధానిగా
# మాజీ న్యాయమూర్తి

**మాజీ జడ్జి షేక్ అజ్మత్ సయీద్ పేరును పిటిఐ**

**విపక్షాల తీరుపై మండిపడ్డ ఇమ్రాన్ ఖాన్**

**అవిశ్వాస తీర్మనంపై విచారణ నేటికి వాయిదా**

**ఇస్లామాబాద్,ఏప్రిల్4:** పాకిస్తాన్‌లో తారాస్థాయికి చేరుకున్న రాజకీయ సంక్షోభంతో ఆ దేశ జాతీయ అసెంబ్లీని అధ్యక్షుడు ఆరిఫ్ అల్వి రద్దు చేశారు. అనంతరం పాకిస్తాన్ ఆపధర్మ ప్రధానమంత్రి ఎవరనే దానిపై చర్చ మొదలైంది. కాగా, సుప్రీంకోర్టు మాజీ జడ్జి షేక్ అజ్మత్ సయీద్ పేరును ఆపధర్మ ప్రధానమంత్రిగా ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీపుల్స్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ ప్రతిపాదించింది. మరో 90 రోజుల్లో జాతీయ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అప్పటి వరకు అజ్మత్ సయీద్‌నే పాక్ ఆపధర్మ ప్రధనిగా కొనసాగించాలని పీటీఐ భావిస్తోంది. జాతీయ అసెంబ్లీలో విపక్షాలన్నీ ఏకమై ఇమ్రాన్ ఖాన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టాయి. ప్రధాని సొంత పార్టీ పీటీఐ నుంచి కూడా

- మిగతా 2లో



## తెలంగాణలో పండించిన ధాన్యాన్ని కేంద్రం
# కొనాల్సిందే

- కేంద్రం దిగొచ్చే వరకు తగ్గేది లేదు
- జిల్లా తెరాస అధ్యక్షులు, ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**మెట్ పల్లి ప్రజామంటలు, ఏప్రిల్ 04,:**
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద తెరాస పార్టీ కార్యకర్తలతో కలిసి జిల్లా తెరాస అధ్యక్షులు, శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నిరసన దీక్షలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చే వరకు తగ్గే ప్రసక్తే లేదని కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్పష్టం చేశారు, తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లి పట్టణంలో రైతులు, టీఆరెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన దీక్షకు దిగారు, కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేస్తూ, తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షపై ఆయన మండిపడ్డారు, రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మొదటినుండి వివక్షను చూపుతుందని మండిపడ్డారు, ఉద్యమ నాయకుడు,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతిని ఓర్వలేక బిజెపి నాయకులు

- మిగతా 5లో

## ప్రజానాడి







హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ప్రమోద్ అగర్వాల్ తిరుమలలో విరాళంగా నిర్మించి ఇచ్చిన జగన్నాథ భవన్ అథితి గృహాన్ని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,టీటీడీ జె ఈ వ ధర్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ముఖ్య అతిధులుగా ఏ పి ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి రాజేశం గౌడ్, టీటీడీ సభ్యులు రాములు, మారుతి,అతిధులు గా ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను, చీఫ్ విప్ అభయ్ చౌదరి, సామినేని ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,ఏప్రిల్4: టీఎస్ ఎడ్‌సెట్ -2022 నోటిఫికేషన్ విడుదలైంది. 2022-23 విద్యా సంవత్సరానికి గానూ రెండేండ్ల బీఎడ్ కోర్సుకు సంబంధించిన పూర్తి



వివరాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఎడ్‌సెట్ కన్వీనర్ రామకృష్ణ, ఎడ్‌సెట్ కో కన్వీనర్ శంకర్ విడుదల చేశారు. ఏప్రిల్ 7 నుంచి జూన్ 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆలస్య రుసుంతో జులై 15 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. జులై 26, 27 తేదీల్లో ఎడ్‌సెట్ పరీక్ష నిర్వహించ నున్నారు. రాష్ట్రంలోని 220 బీఎడ్ కళాశాలల్లో 19,600 సీట్లు కలవు. గతేడాది నిర్వహించిన ఎడ్‌సెట్‌లో 33,683 మంది విద్యార్థులు అర్హత సాధించారు.

# పెట్రో ధరలపై పార్లమెంటులో విపక్షాల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

హోరెత్తించారు.గత కొన్ని సంవత్సరాలుగా మరుగున పడిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుకు తెచ్చేందుకు తృణమూల్ కాంగ్రెస్ మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. ఈ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలని కోరుతోంది. సోమవారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఎగువసభలో ప్రవేశపెట్టేందుకు నోటీసు ఇచ్చామని టిఎంసి రాజ్యసభ సభ్యుడు డెరెక్ ఓబ్రియన్ తెలిపారు. ప్రజా ప్రయోజన సమస్యల్ని లేవనెత్తే అవకాశమున్న రూల్ 168 కింద ఆయన ఈ నోటీసు ఇచ్చారు. ఈ బిల్లును ఏప్రిల్ 8న రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నామని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించి, ఓటు వేయాలని ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా అన్ని ప్రధాన పార్టీల మహిళా ఎంపీల పర్సంటేజ్ వివరాలను ఆయన వెల్లడించారు. టిఎంసీలో 37 శాతం మహిళా ఎంపీలు ఉన్నారని, అధికార బిజెపిలో మాత్రం కేవలం 13 శాతం మంది మాత్రమే మహిళా ఎంపీలు ఉన్నారని ఆయన తెలిపారు. కాగా, ప్రధానంగా లోక్‌సభలోనూ, రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు కేటాయించాలని ఈ బిల్లు ఉద్దేశం. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996లో దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పుడు తొలిసారిగా లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత 1988, 1999, 2008లో మూడుసార్లు ప్రవేశపెట్టారు. 2008లో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై స్టాండింగ్ కమిటీ పరిశీలన తర్వాత 2010లో రాజ్యసభలో ఆమోదించి... లోక్‌సభకు పంపారు. అయితే 2014లో 15వ లోక్‌సభ ముగియడంతో ఆ బిల్లు రద్దయింది. తాజాగా ఇప్పుడు ఈ బిల్లును టిఎంసి ముందుకు తెచ్చింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 8వ తేదీతో ముగియనున్నాయి. సమావేశాలకు చివరి వారం కావడంతో అధికారపార్టీ కీలక బిల్లులకు సభ ఆమోదముద్ర వేయించుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో బీజేపీ తమ పార్టీ రాజ్యసభ సభ్యులకు విప్ జారీ చేసింది. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు సభ్యులంతా తప్పనిసరిగా సభకు హాజరుకావాలని ఆదేశించింది. సమావేశాల చివరి వారంలో కేంద్రం 7 బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని భావిస్తోంది. వాటిలో 3 బిల్లులకు లోక్ సభ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎగువ సభలో ఈ బిల్లులపై చర్చకు బీఏసీ 17 గంటల సమయం కేటాయించింది. త్రిపురకు సంబంధించిన కానిస్టిట్యూషన్ (షెడ్యూల్ ట్రైబ్) ఆర్డర్ (అమెండ్మెంట్) బిల్ 2022, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (అమెండ్ మెంట్) బిల్లు 2022, ది చార్టర్డ్ అకౌంటెంట్, ది కాస్ట్ అండ్ వర్క్ అకౌంటెంట్స్ అండ్ ది కంపెనీ సెక్రటరీస్ అమెండ్ మెంట్ బిల్లు 2021, యూపీకి సంబంధించి ది కానిస్టిట్యూషన్ (షెడ్యూల్ కాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబ్) ఆర్డర్స్ అమెండ్ మెంట్ బిల్లు 2022, ది క్రిమినల్ ప్రొసీజర్ ఐడెంటిఫికేషన్ బిల్లు 2022, ది ఇండియన్ అంటార్కిటికా బిల్లు 2022, ప్రొహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ యాక్టివిటీస్ అమెండ్ మెంట్ బిల్లు 2022 లపై చర్చ అనంతరం సభ ఆమోదంపొందాలని కేంద్రం భావిస్తోంది.

# శ్రీలంకకు అండగా నిలవండి

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దయచేసి శ్రీలంకకు వీలైనంత ఎక్కువ సహాయాన్ని అందించండి. తోడ్పాటును మరింత పొడిగించండి. ఇది మా మాతృభూమి. మా మాతృభూమిని మేము కాపాడుకోవాలి. అందుకు మీ సహకారం చాలా కావాలని ప్రేమదాస అన్నారు. శ్రీలంకలో ఎన్నికల గురించి మాట్లాడుతూ 'సామాజిక సేవ, రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నింటికీ సిద్ధపడి వచ్చాను. ఎలాంటి పరిస్థితిలోనైనా శ్రీలంక కోసం, ఇక్కడి ప్రజల కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నా' అని అన్నారు. కాగా, తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగిన శ్రీలంకలో ప్రజా నిరసనలు వెల్లువెత్తడంతో ప్రధాని మహీంద్ర రాజపక్స ఆదివారం రాజీనామా చేసినట్లు సమాచారం. ఆయన తన రాజీనామా లేఖను అధ్యక్షుడు గొటబయ రాజపక్సకు పంపారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు తీవ్రం కావడంతో దేశంలో ఇప్పటికే సామాజిక మాధ్యమాలపై ఆంక్షలు విధించారు. తాజా సంక్షోభం తమ ప్రభుత్వ నిర్ణయాల వల్ల కాదని, కోవిడ్ మూలంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని విదేశీ మారక నిల్వలు కరిగిపోయాయని రాజపక్స ప్రభుత్వం చెబుతూ వస్తోంది. సంక్షోభంలో చిక్కుకున్న శ్రీలంకకు భారత్ పెద్ద ఎత్తున సాయం అందిస్తోంది. 2.5 బిలియన్ డాలర్ల సాయంతో పాటు లక్షల టన్నుల ఇంధనాన్ని పంపింది. బియ్యం కూడా పంపింది.

# దేశాన్ని తప్పుదోవ పట్టించిన గోయల్

## సభాహక్కుల నోటీస్ ఇచ్చిన టిఆర్ఎస్

న్యూఢిల్లీ,ఏప్రిల్4: కేంద్ర ఆహారశాఖ మంత్రి పీయూష్ గోయల్.. దేశాన్ని తప్పుదోవ పట్టించారని టిఆర్ఎస్ ఆరోపించింది. గత శుక్రవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. డబ్ల్యూటీవో ఆంక్షల వల్లే పారా బాయిల్డ్ రైస్‌ను విదేశాలకు ఎగుమతి చేయడంలేదన్నారు. అయితే కేంద్ర మంత్రి పీయూష్ చేసిన వ్యాఖ్యలు అబద్ధమని సోమవారం టిఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో సభా హక్కుల ఉల్లంఘన నోటీసు జారీ చేశారు. రాజ్యసభ సభ్యులు చైర్మన్‌కు, లోక్‌సభ సభ్యులు స్పీకర్‌కు ఆ లేఖలు ఇచ్చారు. రూల్ 187 ప్రకారం కేంద్ర మంత్రి పీయూష్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నట్లు రాజ్యసభ టిఆర్ఎస్ సభ్యులు తమ లేఖలో తెలిపారు. ఒకటో తేదీన పారా బాయిల్డ్ రైస్ ఎగుమతిపై మంత్రి పీయూష్ ఇచ్చిన సమాధానం తప్పుదోవ పట్టించేలా ఉందని,



వాస్తవానికి విదేశాలకు మిలియన్ టన్నుల బాయిల్డ్ రైస్‌ను ఎగుమతి చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్ లో ఉందని తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు ఆరోపించారు. మంత్రి సమాధానం సరైన రీతిలో లేని కారణంగానే ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. లోక్‌సభ టిఆర్ఎస్ ఎంపీలు కూడా ఇదే అంశాన్ని లేఖలో ప్రస్తావిస్తూ రూల్ 222 కింద స్పీకర్‌కు నోటీసు ఇచ్చారు.

# రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి..

టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటుగా మండల పరిధిలోని రైతులు పెద్ద సంఖ్యలో దీక్షల్లో పాల్గొన్నారు. రైతుల ఆకాంక్షలను కేంద్రానికి తెలిపి, రాజకీయాలను పక్కకు పెట్టి వడ్లను కొనుగోలుచేసే విధంగా నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. ఉద్యమ కార్యాచరణపై సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. పార్టీ నాయకులకు



దిశానిర్దేశంచేశారు. యాసంగిలో వరి వేయాలని, సీఎం కేసీఆర్‌తో సంబంధం లేకుండా ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రైతులను రెచ్చగొట్టిన వీడియోలను ప్రజలు, రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి నిలదీస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించడానికి ప్రయత్నిస్తే బీజేపీ నేతలు వరివేసేలా రెచ్చగొట్టి ఇప్పుడు మాత్రం చేతులు ఎత్తేసిన వైనాన్ని రైతులకు టీఆర్ఎస్ నేతలు వివరిస్తున్నారు. తెలంగాణను, ఇక్కడి ప్రజలను, రైతులను పదే పదే అవమానించేలా, అవహేళన చేసేలా మాట్లాడుతున్న నాయకులు, కేంద్రం వైఖరిని రైతులకు వివరిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు నూకలు అలవాటు చేయండి, రాష్ట్ర మంత్రులకు పనిలేకుండా ఢిల్లీకి వస్తున్నారా అంటూ కేంద్ర మంత్రి గోయల్ చేసిన వ్యాఖ్యలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నారు. ఆహార భద్రత చట్టానికి మార్పులు తీసుకువస్తే లక్షల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని, వన్ నేషన్ వన్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకురావాలని టీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నది. టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీలు ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఉభయ సభలు ముగిసే వరకు నిరసనలను కొనసాగించాలని నిర్ణయించారు. కేంద్రం నుంచి స్పందన వచ్చే వరకు ఇదే విధమైన కార్యాచరణతో ముందుకువెళ్లనున్నారు. కేంద్రం వడ్లను కొనాలని ఒత్తిడి పెంచేందుకు టీఆర్ఎస్ మొదటి దశ ఉద్యమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ, ఎంపీపీ, జడ్పీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో తీర్మానాలుచేసి ప్రధాని, కేంద్ర మంత్రి గోయల్‌కు పంపించారు. కేంద్రమంత్రిని కలిసి వడ్లను కొనాలని రాష్ట్ర మంత్రుల బృందం కోరిం ది. కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రెండో విడత కార్యాచరణను అమలు చేస్తున్నారు. సోమవారం మండల కేంద్రాల్లో నిరసన అనంతరం ఈ నెల 6న రాష్ట్రంలోని ప్రధానమైన నాలుగు జాతీయ రహదారులు నాగపూర్, ముంబై, బెంగళూరు, విజయవాడ జాతీయ రహదారులపై రాస్తారోకో చేపడతామని తెలిపారు. 7న హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేపట్టనున్నారు. 8న రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తారు. ప్రతి రైతు, ప్రతి టీఆర్ఎస్ కార్యకర్త, నాయకుల ఇండ్లపై నల్లా జెండాను ఎగురవేస్తారు. ఈనెల 11న ఢిల్లీలో నిరసన దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ సర్కారు వివక్ష చూపుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం వరి ధాన్యం కొనుగోలు బాధ్యత కేంద్రానిదేనని, కానీ కేంద్ర ఆహార, పౌర సరఫరాల మంత్రి పీయూష్ గోయల్ అబద్దాలు చెబుతూ ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నారని ఆరోపించారు. వడ్లు కొనకుండా తప్పించుకోవాలని చూస్తే రాష్ట్రంలో బీజేపీకి పూర్తిగా నూకలు చెల్లినట్లేనని మంత్రి గంగుల హెచ్చరించారు. యాసంగి వడ్లను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ టీఆర్ఎస్ పార్టీ ధర్నాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నేతలు అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ దగ్గర జరిగిన ధర్నాలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణను కేంద్ర అవమానిస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజలు నూకలు తినాలంటూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అనడం సరికాదని అన్నారు. మనల్ని నూకల తినమని చెప్పిన బీజేపీ నాయకులతోనే నూకలు తినిపిద్దామని అన్నారు. తెలంగాణపై నిజంగా ప్రేమ ఉంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేంద్రంతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయించాలని చెప్పారు. కేంద్రం దిగి వచ్చే వరకూ తమ పోరాటం ఆగబోదని గంగుల స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిపై ఈ నెల 8న నల్లజెండాలు పెట్టుకుని కేంద్రంపై నిరసన వ్యక్తం చేయాలని చెప్పారు. కేంద్రం ధాన్యం కొనకపోతే మీరు కొంటారా లేదా అని మంత్రి గంగుల కమలాకర్‌ను ఓ రైతు ప్రశ్నించాడు. నేడు కరీంనగర్, గోపాల్‌పూర్ స్టేజ్ వద్ద టీఆర్ఎస్ నిరసన దీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ రైతు ధాన్యం కొనుగోలు విషయమై ప్రశ్నించగా..
కేంద్రం చేతులు ఎత్తేశాక చూద్దామని సమాధానమిచ్చారు. కేంద్రంతో సంబంధం లేకుండా ధాన్యం కొనాలని రైతు కోరారు. సీఎం కేసీఆర్ మంచి నిర్ణయం తీసుకుంటారని గంగుల సమాధానమిచ్చారు. కేంద్రంపై ముందుగా ఒత్తిడి తెద్దామని గంగుల సర్ది చెప్పారు. వడ్ల కొనుగోలు విధానంపై కేంద్రం తీరును నిరసిస్తూ చేపట్టిన ధర్నాలో జిల్లా వ్యాప్తంగా టీఆర్ఎస్ నేతుల పాల్గొన్నారు. మంత్రి ప్రశాంత్రెడ్డి, ఎమ్మెల్యేలుబాజిరెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు ధర్నాల్లో పాల్గొన్నారు.
నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వడ్లు పూర్తిగా కొనుగోలు చేసే వరకూ ఆందోళనలు చేస్తామని చెప్పారు. ఈ నెల 11న ఢిల్లీలో భారీ స్థాయిలో ధర్నా చేస్తామన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం దొంగాట ఆడుతోందని దీనిని ప్రజలు గమనించి కేంద్రంపై టీఆర్ఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో గల్లీలో ఒక మాట.. ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతూ బీజేపీ నేతలు నాటకాలాడుతున్నారన్నారు. యాసంగిలో వరి వేయకుండా కెసిఆర్ పిలుపునిస్తే బిజెపి నేతలు వరి వేయాలంటూ రైతులను రెచ్చగొట్టారని అన్నారు. ఇప్పుడు వారంతా ఎక్కడ అని మంత్రి ప్రశ్నించారు. వరివేయమన్న బిజెపి నేతలు కేంద్రంపై వత్తిడి తెచ్చి వడ్లుకొనిపించాలన్నారు. లేకుంటే వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఆహార భద్రత చట్టం ప్రకారం రాష్ట్ర అవసరాలకు పోను మిగిలిన ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలని అది వారి బాధ్యత అన్నారు. రెండేళ్లుగా కేంద్రం తెలంగాణపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ బాయిల్డ్‌రైస్ కొనమని చెప్పడం సరికాదన్నారు. యాసంగిలో వడ్లు పట్టిస్తే 33కిలోలకు పైగా నూకలే వస్తాయని ఇదే విషయాన్ని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్‌ను కలిసి వివరిస్తే రాష్ట్ర ప్రజలను అవమానపరిచేలా ఆయన మాట్లాడారన్నారు. జిల్లా రైతాంగం కేంద్రంపై టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలన్నారు. కేంద్రం యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో మోసం చేస్తుందని గ్రహించి సీఎం కేసీఆర్ వరి వేయవద్దని చెబితే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని ప్రతి గింజకొనే బాధ్యత తాము తీసుకుంటున్నామని ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడి వరి వేయించారని.. ఇప్పుడు రా రైసే కొంటాం, బాయిల్డ్‌రైస్ కొనమని మాటామార్చడం సిగ్గుచేటన్నారు. ఎంపీ అర్వింద్ ఢిల్లీలో ఏదేదో మాట్లాడుతున్నాడని రా రైస్, బాయిల్డ్‌రైస్ కొనేలా కేంద్రాన్ని బీజేపీ నేతలు చెప్పినమాట వాస్తవంకాదా అని ప్రశ్నించారు. 11న డిల్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీచైర్మన్‌లు, మే యర్‌లు, మున్సిపల్ చైర్మన్‌లు, కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, సొసైటీల చైర్మన్‌లతో నిరసన దీక్ష నిర్వహిస్తామన్నారు. పసుపుబోర్డు హామీని నిలబెట్టుకోలేని ఎంపీ అర్వింద్ ఎక్కడ అంటూ ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిలదీసారు. ఎంపీ అర్వింద్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పట్టపగలే పారిపోయాడని అన్నారు.కేంద్రం యాసంగి ధాన్యం కొనకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరిగే పరిస్థితి ఉ ఒడదన్నారు. కేంద్రంలోని బీజేపీ తన దుష్ట రాజకీయాల కోసం తెలంగాణ రైతులను ముంచే కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటు అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. ధాన్యంకొనాల్సిన కేదం÷-రం చేతులెత్తేసిందన్నారు. ఆహార భద్రత చట్టం ప్రకారం దేశంలో పండిన ప్రతి వరి, గోధుమ గింజను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసేదాక మోదీ ప్రభుత్వాన్ని వదిలేదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలనే టీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు.. సూర్యాపేట నియోజకవర్గ కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం వైఖరి తెలిసే వరి సాగు చేయొద్దని సీఎం కేసీఆర్ ముందే రైతులకు సూచించారన్నారు. వరి వేయాలని బీజేపీ నేతలు రైతులను రెచ్చగొట్టారన్నారు. వరి కొనిపిస్తామన్న బీజేపీ నేతలు ఇప్పుడు కనిపించడం లేదని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్ లను నియంత్రించే అధికారం కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందన్న మంత్రి, రాష్టాలలో పండిన పంటలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ ప్రాంతాలకు తరలించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తిరోగమన విధానాల వల్ల దేశంలో ఆకలి కేకల సూచీ అధ్వానంగా కింది స్థాయికి పడిపోయిందన్నారు.తెలంగాణ రాష్ట్రం వల్లే సోమాలియా తరహా ఆకలి కేకలు దేశం లో తప్పాయన్నారు. కేంద్రంలో ఒకలా, రాష్ట్రంలో ఒకలా ప్రవర్తిస్తున్న బీజేపీ దుర్మార్గపు రాజకీయాలకు చరమగీతం పాడాలని మంత్రి పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పద్ధతి చూస్తుంటే కాకులను కొట్టి గద్దలకు వేస్తున్నట్టుగా ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టిన దళారులకు 11 లక్షల కోట్లు కేంద్రం మాఫీ చేసింది. అందులో 11 వేల కోట్లు ఆరుగాలం కష్టపడే రైతుల పంటల కొనుగోలుకు పెట్టమంటే కేంద్రం వెనకా ముందు ఆడుతుందని విమర్శించారు. తెలంగాణ రైతులు పండించిన యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేయబోమని చెబుతున్న కేంద్ర వైఖరిని నిరసిస్తూ, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది. అందులో భాగంగా పాలకుర్తి నియోజవర్గంలో జరిగిన నిరసన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. గత ఏడేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో 23 లక్షల కోట్ల ఆదాయం కేంద్రానికి వచ్చింది. అందులోంచి దేశానికి అన్నం పెట్టే రైతన్నకు 10 వేల కోట్లు కూడా ఇవ్వలేరా? అని మంత్రి ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడుపుతోందా? లేక దళారీలా వ్యవహరిస్తుందా? తెలియడం లేదు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఘోరంగా మాట్లాడుతున్నారు. బండి సంజయ్ కేంద్రంతో బియ్యం, ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనదేనని, సీఎం కేసీఆర్ మాటలు పట్టించుకోవద్దని అంటారు. కిషన్ రెడ్డి వరి వేయమని రైతులకు చెబుతారు. ఇప్పుడు అంతా కలిసి రాష్ట్రమే కొనుగోలు చేయాలని గోల్ మాల్ చేస్తున్నారు అని మంత్రి మండిపడ్డారు. బీజేపీ అబద్దాలతో అధికారంలోకి వచ్చి పబ్బం గడుపుతున్నదని ఆరోపించారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే ధాన్యం కొనుగోలు చేసే వరకు ఆందోళన విరమించ బోమని మంత్రి ఎర్రబెల్లి స్పష్టం చేశారు.

**రైతులను బిజెపి నేతలే రెచ్చగొట్టారు**
**వరి వేయమని చెప్ప ధాన్యం కొనకుంటే ఎలా?**
**మండిపడ్డ మంత్రి నిరంజన్ రెడ్డి**

యాసంగిలో వరి సాగు చేయొద్దని ప్రభుత్వం చెప్పిన రాష్ట్ర బిజెపి నేతలు అన్నదాతలను రెచ్చగొట్టారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ధాన్యాన్ని కోనేల చేస్తామన్న బిజెపి నేతలు ఇవ్వాళ కనిపించడంలేదని, తెలంగాణలో ధాన్యం కొనాలని తెలంగాణ బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని అగడం లేదని ఆరోపించారు. ధాన్యం కోనుగోలు వ్యవహారంలో కేంద్ర వైఖరికి నిరసనగా మహబూబ్ నగర్ జిల్లా మసాపేటలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నేరుగా వడ్లు తీసుకోవాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? ధాన్యం కొనుగోలు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన కేంద్రం వినిపించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిలో తెలంగాణ ఎదిగిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం వరి వేయొద్దని రైతులకు చెప్పిన బిజెపి నేతలు వరివేసేలా రైతులను రెచ్చగొట్టారని చెప్పారు. ప్రభుత్వంతో ధాన్యం కొనిపిస్తామని ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నదని, 40 డిగ్రీలు దాటితే నూకలు ఎక్కువగా వస్తాయని తెలిపారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం బియ్యం కాకుండా నేరుగా వడ్లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పండిన ధాన్యం మొత్తాన్ని కొనాల్సిందేనని స్పష్టం చేశారు.

# రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

## రాహుల్ గాంధీతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు భేటీ



న్యూఢిల్లీ,ఏప్రిల్4( ): ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో 39 మంది కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, మాజీ మంత్రులు పాల్గొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, అధికార పార్టీ టీఆర్ఎస్, బీజేపీలతోపాటు ఇతర పార్టీల బలాబలాలను అడిగి తెలుసుకున్నట్లుగా తెలుస్తోంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఇప్పటికే చేస్తున్న కార్యక్రమాలు, చేయాల్సిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లుగా తెలుస్తోంది. అంతకు ముందు.. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ రాజకీయ వ్యవహారాల కమిటీ ప్రత్యేకంగా సమావేశమైంది. సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మానిక్కం ఠాగూర్, సెక్రటరీలు బోసరాజు, శ్రీనివాసన్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పీసీసీ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్కతో పాటు పలువురు నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పార్టీ అంతర్గత వ్యవహారాలు, సభ్యత్వ నమోదు, ఏఐసీసీ పిలుపు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ అంశాలపై చర్చించారు. ఇదిలావుంటే.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు(%ఎఎ%) కు సోనియా గాంధీ అపాయింట్మెంట్ లభించింది. మరో వైపు ఈ భేటీ కంటే ముందే కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాతో సమావేశమయ్యారు సీనియర్ నేత వీహెచ్. రాష్ట్రంలో సమస్యలపై పోరాడాలని సోనియా సూచించినట్లు ఆయన ప్రకటించారు. పార్టీ వివాదాలపై బహిరంగంగా స్పందించలేనన్న వీహెచ్.. పెరిగిన పెట్రోల్, డీజిల్‌పై ఆందోళన చేస్తామన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వివిధ పరిణామాలను సోనియాకు వివరించేందుకు పలుమార్లు ఢిల్లీకి వెళ్లిన వి.హన్మంతరావుకు సోనియా అపాయింట్ దక్కలేదు. అయితే.. తాజాగా ఆయనకు సోమవారం సాయంత్రం 5 గంటలకు సోనియా అపాయింట్ మెంట్ లభించింది.

# అధికారం కోసం అబద్దాలను నమ్ముకున్న బిజెపి

## వడ్లుకొనాలంటూ ఆందోళనలో పాల్గొన్న మంత్రి

మహబూబ్‌నగర్,ఏప్రిల్4 : కేంద్రంలోని బీజేపీ పార్టీ వందేళ్ల అబద్దాలను అప్పుడే చెప్పేసింది. అధికారం కోసం అబద్దాలను నమ్ముకున్న ఏకైక పార్టీ బీజేపీ అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. జిల్లాలోని మూసాపేట మండల కేంద్రంలో కేంద్రమే వడ్లను కొనుగోలు చేయాలనే నినాదంతో టీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. 2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ రైతులతో సమావేశం నిర్వహించి కేంద్రం రైతుల పంటలు కొనడం లేదని, తాము అధికారంలోకి వస్తే రైతులు పండించిన అన్ని పంటలు కొంటామని చెప్పారు.
కేంద్రంలో అధికారంలోకి రావడానికి ప్రణాళికాబద్ధంగా అబద్దాలతో ప్రజలను నమ్మించారని ధ్వజమెత్తారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్రమోదీ చెప్పిన మాటల ఆధారాలను మంత్రులు, ఎంపీల బృందం చూపితే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మొహంలో నెత్తురు చుక్క లేదు. కేంద్ర ప్రభుత్వానికి ముందుచూపు లేని కారణంగా దేశంలోని రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలన సరిగా లేకుంటే ప్రజలు శిక్షిస్తారు. మీ శాపనార్థనాలతో కేసీఆర్‌కు ఒరిగేది ఏమీ లేదన్నారు. వెయ్యేళ్ల కింద రాజులు కట్టిన దానికంటే రెట్టింపుగా యాదాద్రి ఆలయాన్ని నిర్మించారు. దేశమంతా తిరిగి బీజేపి బండారాన్ని బయటపెడతామన్నారు. ధాన్యం కొనే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు.

# ఖమ్మం మార్కెట్లో మిర్చినాణ్యతా కేంద్రం

## ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం,ఏప్రిల్4: ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మిర్చి నాణ్యత పరీక్షా కేంద్రాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో 45 లక్షల విలువ గల యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ యంత్రాల ద్వారా మిర్చి నాణ్యతను పరీక్షించవచ్చని మంత్రి పువ్వాడ అన్నారు. మిర్చి పొడవు, రంగు, తాలు శాతం, తొడిమెల శాతం, గింజల శాతం, వేస్టేజీ ఎంత అనే విషయాలను తెలుసుకోవచ్చని చెప్పారు. దీంతో రైతులు మోసపోకుండా మంచి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. కాగా, రాష్ట్రంలో మిర్చి బంగారమైంది. గోల్డ్ రేట్లను వెనక్కి నెడుతూ రికార్డ్ స్థాయిలో ధర పలుకుతోంది. ఒకప్పుడు 10 వేలు దాటితే గొప్ప అనుకున్న.. రైతన్నకు ఎర్రబంగారం కాసులు కురిపిస్తోంది. ఇవాళ ఏకంగా దేశీయ మిర్చి ధర తులం బంగారం ధరను దాటింది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో రికార్డు స్థాయిలో మిర్చి ధర పలికింది. దేశీయ మిర్చి ధర క్వింటాల్ 55 వేల 551 రూపాయిలు పలికింది. మార్కెట్ చరిత్రలో ఇదే అత్యధిక ధర అని అధికారులు చెబుతున్నారు. మరో వైపు పత్తి కూడ రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. క్వింటాల్ పత్తి ధర 12 వేల 110 పలికింది. ఇది కూడా అత్యధిక ధర అని అధికారులు అంటున్నారు. మిర్చి ధర రోజు రోజుకు పెరుగుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పాక్ ఆపధర్మ ప్రధానిగా మాజీ న్యాయమూర్తి

మొదటిపేజీ తరువాయి..

అర డజను మందికి పైగా సభ్యులు ప్రతిపక్షాలతో చేతులు కలిపారు. అయితే ఇమ్రాన్ వారందరికీ షాకిచ్చారు. జాతీయ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఖాసీం సురీ ఆదివారం అవిశ్వాస తీర్మానాన్ని తిరస్కరించారు. విపక్షాలు ప్రవేశ పెట్టిన తీర్మానం రాజ్యాంగానికి, పాకిస్తాన్ నిబంధనలకు విరుద్ధమని ప్రకటించారు. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. సభను రద్దు చేసే హక్కు డిప్యూటీ స్పీకర్‌కు లేదని స్పష్టం చేసింది. ప్రభుత్వ పక్ష వాదనను సుప్రీం మంగళవారం మధ్యాహ్నం పన్నెండున్నరకు విననుంది. మరోవైపు ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ ప్రతిపక్షాలపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు తనపై మూడున్నర ఏళ్లుగా అవినీతి ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షాలు కోట్లాది రూపాయలు వెచ్చించి సభ్యులను కొనుగోలు చేసేందుకు యత్నించాయని, తన ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకున్నాయని ఇమ్రాన్ చెప్పారు. ప్రతిపక్షాల తీరుకు నిరసనగా ఇస్లామాబాద్‌లో నేడు ధర్నా చేస్తానని ఇమ్రాన్ ప్రకటించారు. తాను అమెరికాకు స్నేహ హస్తం అందించినా తనను నమ్మడం లేదని, తనకు విలువ ఇవ్వడం లేదని ఇమ్రాన్ వాపోయారు. 90 రోజుల్లో ఎన్నికలు ఖాయమని భావిస్తోన్న ఇమ్రాన్ ఖాన్ పీటీఐ పార్టీ టికెట్లపై నిర్ణయం తీసుకునేందుకు పార్టీ నేతలతో మంగళవారం కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఇమ్రాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ప్రతిపక్షాలు నిన్న ఉదయం అవిశ్వాస తీర్మానం పెట్టగా పాక్ నేషనల్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూర్ తిరస్కరించారు. అనంతరం ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సభను రద్దు చేయాలని అధ్యక్షుడు ఆరిఫ్ అలీకి సిఫార్సు చేశారు. ఇమ్రాన్ ప్రభుత్వ సిఫార్సు మేరకు అధ్యక్షుడు ఆరిఫ్ అలీ సభను రద్దు చేశారు. ఈ తతంగాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. మరోవైపు సభ రద్దు నేపథ్యంలో ఇమ్రాన్ ప్రధానిగా నిర్ణయాలు తీసుకోలేరని పాక్ కేబినెట్ సెక్రటేరియట్ స్పష్టం చేసింది.



మెట్ పల్లి బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎండి నయీమ్ ని శాలువా తో ఘనంగా సన్మానించిన కార్యక్రమంలో పాల్గొన్న పిప్పెర రాజేశ్, డాక్టర్ నాగభూషణం, బేతు శంకర్, భార్గవ్, తదితరులు



## సాయి అఖండ నామ సంకీర్తన ప్రారంభం

జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): జగిత్యాల కృష్ణానగర్ షిరిడి సాయి బాబా ఆలయములో వారం రోజుల పాటు నిర్వహించే సాయి అఖండ నామ సంకీర్తన భజనను సోమవారం వేద పండితుల పూజ కార్యక్రమంతో ఘనంగా ప్రారంభించారు. వారం రోజుల పాటు నిత్యం సాగే నామ సంకీర్తనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డి ఎస్ పి రత్న పురం ప్రకాష్, ధర్మకర్తలు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మార కైలాసం, ఎలుగందుల సత్యనారాయణ, అయిల్నేని కిషన్ రావు, కళాశ్రీ గుండేటి రాజు, మానాల కిషన్, నీలం దశరథరెడ్డి, తిగుళ్ల విషు శర్మ, వేణుమాధవ చార్య, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టపరిస్థితుల్లో విధులు నిర్వహించేవాడే పోలీస్

**పోలీస్ పరేడ్ లో సీఐ శ్రీనివాస్**



భీమదేవరపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశాల మేరకు ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి, మల్కనూర్ మరియు వంగర పోలీస్ స్టేషన్ సిబ్బందికి భీమదేవరపల్లీ ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఎల్కతుర్తి సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారి సమస్యలను, సంక్షేమాల గురించి పోలీస్ సిబ్బందితో వారితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. విధుల యందు కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో సైతం విధులు నిర్వహిస్తూ, పోలీస్ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు. అనంతరం ములుకనూర్ ఎస్సై సురేష్ మాట్లాడుతూ%ౌా%. పోలీస్ ఉద్యోగం రావడం ప్రతి ఒక్కరు గర్వపడాలని, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా మనం పని చేయాలని సూచించారు. వంగర ఎస్సై నవిత మాట్లాడుతూ%ౌా%. ఎండనక వాననక విధులు నిర్వహిస్తూ, తన కుటుంబంలో జరిగే ఏ కార్యక్రమాలకు కూడా హాజరు కాలేని పరిస్థితిలో ప్రజాసేవలో నిమగ్నమై అంకితభావంతో పని చేసే వాడే పోలీస్ అని అన్నారు.

### ఉగాది పర్వదినాన హిందూ-ముస్లిమ్ సమ్మేళనం ఫకీర్షావళి జాతర

### దామెరగుట్ట పై వెలసిన ఫకీర్షావలి సమాధి



భీమదేవరపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మండలంలోని దామెర గ్రామంలో ఉగాది పండుగ రోజున హిందూ ముస్లిమ్ భాయ్ భాయ్ అంటూ కోలాహలంగా ఉల్లాసంగా నిర్వహించే జాతరలో కులం, మతం అనే తేడా లేకుండా ఫకీర్షావలీ దర్గాను దర్శించుకుని వేడుకలు జరుపు కుంటారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో ఫకీర్షావలీ గుట్టపై ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన కుల మతాలకతీతంగా పకీర్షావలీ దర్గా జాతర జరుగుతుంది. ముస్లిం మత పెద్దలు ఉగాది రోజున గంధాన్ని గుట్ట కింది నుంచి తీసుకెళ్లి సమాధికి అలంకరించడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని గ్రామస్థులు తెలిపారు. అనంతరం భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కులు అప్పగిస్తారు. జాతర సందర్భంగా ముజావర్లు ఫకీర్షావలీ గుట్టను అందంగా అలంకరిస్తారు.



**హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన శనిగరం రేణుక మరియు చిర్ర ఓదేలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి.**

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బి.సి లకు 2 లక్షల కోట్లు కేటాయించాలి

**గొల్లపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బి.సి. లను ఓటు బ్యాంకు రాజకీయలకు మాత్రమే ఉపయోగించుకుంటున్నాయే తప్ప దేశంలో రాష్ట్రంలో మెజారిటీలైన బి.సిల యొక్క హక్కులను కాలరాస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అధికారంలోకి వచ్చి యేండ్లు గడుస్తున్నాయి. కానీ బి.సి. ల అభివృద్ధికీ ఎలాంటి కార్యచరణ పథకాలు, తీసుకున్న దాఖలాలు లేవు. కేంద్ర ప్రభుత్వము బి.సి. లను కులాల వారిగా జనగణన చేయమంటే చేయకుండా కాలయాపన చేస్తుంది. బి.సిలకు కేంద్రంలో బి.సి మంత్రిత్వ శాఖ ఇవ్వడం లేదు. బి.సి ప్రధాన మంత్రి చెప్పుకునే నరేంద్ర మోడీతన రెండు టర్మ్ ల ప్రధాని హెూదాలో దేశములోఉన్న “80 కోట్ల మంది బి.సి లకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. నిరుద్యోగ బి.సిలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించరో చెప్పాలి. బి.సిలను అన్ని రంగాల్లో అణచివేతలకు గురిచేస్తు రాజకీయ పబ్బం గడుపుతున్నారే బి.సి. లకు ఒరగబెట్టింది ఏమీ లేదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బి.సిల అభ్యున్నతికి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించలని, కేంద్రసామాజిక న్యాయం సాధికారితలకు కృషి చేయాలి. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగలలో బి.సి. లకు పెద్ద పీట వేయాలి. ప్రతీ సంవత్సరం 2 కోట్ల ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన బి.జె.పి. ప్రభుత్వం ఆ హామీని ఆటకెక్కించింది.తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని. బి.సి. విద్యార్థులను బలోపేతం చేయడానికి విద్యారంగంలో బి.సిలను ముందుంచడానికి ప్రతి జిల్లా కెద్రంలో కేజి నుండి పిజి వరకు కళాశాలలను నిర్మిచి బి.సి ల ఋణం తీర్చుకోవాలని ప్రధాని ని కోరుతూ డిమాండ్ చేస్తున్నము. భారతదేశంలో 80 కోట్ల జనాభా కలిగిన బీసీలు ఉంటే వారి అభివృద్ధికి కేవలం 1400 కోట్ల రూపాయలు కేటాయించడం సమస్త బీసీలను అవమానించడమే. మండల్ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులు 16 సిఫార్సుల్లో ఏ ఒక్క సిఫార్సును గత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ



ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కానీ అమలుపరిచిన దాఖలాలు లేవు. ఇది ఇది చాలా సిగ్గుచేటు అయినా దేశంలో వివిధ కుల వృత్తుల మీద ఆధారపడి బతికేవారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కులవృత్తులు అంతరించిపోతున్న కులవృత్తులు కోల్పోయిన బీసీ కులాలకు స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు వారు అభివృద్ధి పొందేందుకు వారి కుటుంబాలు కడుపునిండా అన్నం తినడానికి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు రాయితీ రుణాలు ఇచ్చి బీసీ కులాలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అలాగే సంచార జాతుల వారి నీ కూడా ఆదుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా బీసీలను అన్ని రంగాలలో అణచివేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చింది కానీ ఇంతవరకు బీసీలకు ఎన్నికల హామీ అయినా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు బీసీలకు ఇంతవరకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదు. మెజారిటీ ప్రజల పై ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఎందుకు అంత కోపం రాబోయే కాలంలో లో బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వాలను గద్దె నుండి దించి తగిన గుణపాఠం చెప్పాలని 60 శాతం ఉన్న బీసీలు సమాయత్తం అవుతున్నారు. కాస్కోండి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ జిల్లా కార్యదర్శి కాళ్ల రాజయ్య ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు ఓరగంటి పెద్దిరాజ్ వీర్ల తిరుపతి, శ్రీపతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు



ధర్మపురి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో సోమ వారం వారం యమ ధర్మరాజుకు విశేష అర్చనలు, పూజా ఓదులు నిర్వహి ంచా రు. పవిత్ర గోదావరి నది తీరా న వెలసి ఆస్తిక ప్రపంచా నికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురి లోని, సమస్త భారతావని లోనే అపు రూపంగా వెలసిన, శ్రీ లక్ష్మీ నరసిం హ స్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భరణీ నక్షత్రంతో కూడిన మాఘ మాస సందర్భంగా రుద్రాభిషేకం, మన్య సూక్తం, ఆయు సూక్తం, యమ సూక్తంతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమాలు అర్చకులచే నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో స్వామి వారికి రుద్రాభి షేకం, మన్యసూక్తం, ఆయుసూక్తం, యమ సూక్తంతో అభిషేకం హారతి మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, పెండ్యాల హరికృష్ణ, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్, బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ రాజగోపాల్, ప్రదీప్ కుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్



సైదాపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): వెన్కేపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని శాసన సభ్యులు వొడితెల సతీష్ కుమార్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి విషయం అని అన్నారు. ఎప్పటి కప్పుడు, ప్రతీరోజూ చలివేంద్రం వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛమైన నీటిని అందించాలని అన్నారు. కరోనా నిబంధనలు తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ గణేష్, మండల పరిషత్ అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, మండల పరిషత్ అధికారి రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి జక్కి తిరుమల, సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెదరకోట రవీందర్, వార్డు సభ్యులు దుంపేటి ఆంజనేయులు, పల్లెమీది కుమార్, గడ్డం శేఖర్, ఈరాల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి నాయకులు రాజేశ్వర్ రెడ్డి, మల్టీపర్పస్ వర్కర్లు, గడ్డం రమేష్, మునిపాల రవి, నాయకులు కొత్త సూర్య ప్రకాష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కచ్చు రవి తదితరులు ఉన్నారు.

### జగిత్యాల టౌన్ 1 విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): 05.04.2022 మంగళవారం ఉదయం 07.45 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 11 కేవీ లైన్ కు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు దృష్యా (పిఎంఐ) జగిత్యాల టౌన్ 1 సెక్షన్ పరధిలో టౌన్ 2 మరియు టౌన్ 3 ఫీడర్ లోని యావర్ రోడ్ లెఫ్ట్ సైడ్, పిక్ అప్ పాయింట్ పక్క సంధి, ఎండీ శంకర్ హాస్పిటల్ ఏరియా, శ్రీరాం నగర్, రాంబజార్, ఎల్.జి. రామ్ లాడ్జి వెనుక సంధి ఏరియా, పురానిపేట ఏరియా లలో సప్లై నిలిపి వేయబడును. కావున వినియోగదారులు సహకరించగలరని కె . అశోక్, ఏఏఈ. ఆపరేషన్ టౌన్ 1 జగిత్యాల కోరారు.



## నిరసన దీక్షలో పాల్గొన్న మండల ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి

తిమ్మాపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): అధికారంలో ఉన్న బిజెపి పాలిత మోడీ ప్రభుత్వాన్ని యావత్ తెలంగాణ రైతుల పక్షాన యాసంగి వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ఎంపిపి కేతిరెడ్డి వనితారెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య యాదవ్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు సాయిల కొమురయ్య, వైస్ ఎంపీపీ వీరారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు మదన రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన దీక్ష



కొడిమ్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల కేంద్రంలో వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులను ఒకలా పంజాబ్ రైతులను ఒకలా చూస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రశాంతి, ఎంపీపీ స్వర్ణలత, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ రాజ నర్సింగరావు, తిరుమలాపూర్ సింగిల్విండో చైర్మన్ రాజేందర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఎంపీటీసీ సామల లక్ష్మణ్,అంకం రాజేశం, కొత్తూరి స్వామి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇందూరు పోచమ్మ దేవాలయంకు విరాళం



కొడిమ్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): కొడిమ్యాల మండల కేంద్రంలోని ఇందూరు పోచమ్మ ఆలయ నిర్మాణం కోసం కొడిమ్యాల గ్రామానికి చెందిన నడిగట్ల పరమేశ్వర్ 5,116 రూపాయలు మరియు రాగి భునందం 5,016 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినారు. వారికి పోచమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గడ్డమీది గంగయ్య ఉపాధ్యక్షులు కొత్తూరి స్వామి కాసారపు తిరుపతి కంచర్ల రామస్వామి మల్లేశం ఐక్య సంఘం అధ్యక్షులు సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ ఫిల్మ్ ను రిలీజ్ చేసిన ఎమ్మెల్యే

హుస్నాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): భరత్ వేమునూరి తెరకెక్కించిన “ఏ ఫిల్మ్ బై భరత్” అనే షార్ట్ ఫిల్మ్ ను శనివారం ధరణి ఆర్ఆర్యూ ట్యూబ్ ఛానల్ లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఈ షార్ట్ ఫిల్మ్ ను చూసి ఆదరించి వారిని ఆశీర్వదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ తాడురి సురేష్, మ్యాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ కమిటి అధ్యక్షుడిగా బాలరాజు

అక్కనపేట ఏప్రిల్ 04 (ప్రజామంటలు): తెలంగాణ అంబేద్కర్ సంఘంగ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూముల సదానందం ఆధ్వర్యంలో అక్కనపేట మండలం కట్కూర్ గ్రామ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఎన్నిక స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడిగా కొడముంజ బాలరాజు ను అనుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా బొల్లి శ్రీనివాస్, గొల్లేన రాజు, ప్రధాన కార్యదర్శిగా జెట్టి సాంబ రాజు, కోశాధికారిగా పంజ రాజమల్లు ను ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు వర్ష శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు, దళిత బహుజన మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): భారతీయ జనతా యువమోర్చా జగిత్యాల ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్ చౌరస్తాలో డ్రగ్స్ నియంత్రణలో విఫలమైనా టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్ మాట్లాడుతూ.... రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని యువతకు చేసిందేమీ లేదన్నారు. ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ నోటిఫికేషన్ల రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా లను నియంత్రణ చేయకపోతే రాబోయే రోజుల్లో యువతను, రాష్ట్ర ప్రజలను ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా డ్రగ్స్ మాఫియా లను అరి కట్టేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్, మరియు బీజేవైఎం జిల్లా కోశాధికారి గుర్రం రంజిత్, జిల్లా అధికార ప్రతినిధి కురుమ రమేష్, మెరుగు ఉమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు దీటి వెంకటేష్, గాజు భాస్కర్ అండ్ శ్రీధర్, చుక్కల ప్రేమ్ సాగర్,ముస్కం సాయికిరణ్, పిస్క నరేందర్, నిఖిల్, వినయ్, లక్ష్మణ్ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంఘ భవనాన్ని ప్రారంభించిన రసమయి





తిమ్మాపూర్ ఏప్రిల్4 (ప్రజామంటలు): తిమ్మాపూర్ మండల కేంద్రంలో గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మరియు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య యాదవ్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల మమత, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్ల కొండ అనిల్, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మాదన రాజేందర్, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, బాపు, కో ఆప్షన్ సభ్యులు మాతంగి అంజయ్య, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ నాయిని వెంకట రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీ లు తిరుపతి రెడ్డి, సంపత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉప సర్పంచులు బేతి శ్రీనివాస్ రెడ్డి, ముదుపు శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు జక్కని రవీందర్, మల్లయ్య యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గుడ్ షెఫర్డ్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ అగాపే గుడ్ షెఫర్డ్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠ్యాంశాలను చక్కగా బోధించి ప్రతిభ కనబర్చారు. అనంతరం జరిగిన సమావేశంలో డైరెక్టర్ కె.యం.జాన్, కరస్పాండెంట్ జయమని జాన్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని వివరించి నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమానికి 17వ వార్డు కౌన్సిలర్ పెర్నిస్వరూప, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షుడు పెట్లోజు సోమేశ్వరాచారి, జి. వై. గిరి ఫౌండేషన్, చైర్మన్ జి. కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి రాజు, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ఆర్జెడి గా సూర్య పాల్, డీఈవో గా వినయ్ చారి, డిప్యూటీ డీఈవో గా తిమోతి, ఎంఈఓ గా వెంకటరమణ,కరస్పాండెంట్ గా ప్రత్యూష, ప్రధానోపాధ్యాయుడు గా అజయ్, ఇన్చార్జిగా చరణ్, ఉపాధ్యాయలుగా సాయి కుమార్, బాలకృష్ణ, ప్రవీణ్ ,వంశీ జోయల్, కౌశిక్, శ్రావణ్, కరుణాకర్, విగ్నేష్, సతీష్, అరవింద్, డానియల్, ప్రేమ్ సుందర్, అజయ్, సుమంత్, ప్రణయ్, విశాల్ శివ, అశ్విత్ రెడ్డి, జాన్ రెవల్యూషన్, ధీరజ్, గ్రేసన్, మహేష్, నితీష్ లు పాల్గొన్నారు.

# పాలకులకు శ్రీలంక సంక్షోభం గుణపాఠం కావాలి !

శ్రీలంకలో ఏర్పడ్డ పరిస్థితులు భారతేదేశానికి ఓ హెచ్చరిక లాంటివి. అక్కడ ఆహారం, ఇందన కొరతలు, విద్యుత్ కోతలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రభుత్వం చేతులెత్తేసి దిగిపోవాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయి. అక్కడ ప్రజలు రోడ్డెక్కి ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం ఏమీ చేయలేక చేతులెత్తేసింది. దీనంతటికి ఉ దారంగా డబ్బులను పంచే కార్యక్రమాలు చేయడమే తప్ప మరోటి కాదు. ఇవి మనకు గుణపాఠాలు కావాలి. పక్కనే ఉన్న చిన్న దేశం శ్రీలంకలో అనుసరించిన ఆర్థిక దివాళా విధానాలు మనదగ్గరా చేస్తున్నారు. అ న ు తా ్ప ద ్ క ్ ం ్ ం గా ల న ు ప్రోత్సహించడం,ఇష్టం వచ్చినట్లుగా ఖర్చులు పెట్టడం, ప్రభుత్వ ధనాన్ని దుబారాచేయడం, పథకాల పేరుతో నగగదు బదిలీలు చేయడం వంటివన్నీ మనదేశం లోని కేంద్ర,రాష్ట్ర పాలకులు చేస్తున్నారు. ఇలా చే÷–తూ పోతే నెత్తిన గుడ్డేసుకోవాల్సి వస్తుందని గుర్తించడం లేదు. ఈ క్రమంలో మన పాలకులు శ్రీలంక సంక్షోభాన్ని మననం చేయాలి. దానిని అధ్యయనం చేయాలి. అందుకు విరుగుడుగా మన విధానాలను మార్చుకోవాలి. శ్రీలంకలో ఆర్థికంగా ప్రభుత్వం చేసిన అనేకానేక తప్పులు, నిర్వహణ లోపాలు, అవినీతి దీనికి ప్రధాన కారణాలని విశ్లేషకుల అంచనాగా ఉ ంది. రాజపక్సకు ఓటు బ్యాంకైన బౌద్ధ సింహాళీయుల్లోనే ఆయనను వ్యతిరేకించే పరిస్థితి వచ్చింది. విదేశీ ఋణాల పునర్వ్యవస్థీకరించడంలో ప్రభుత్వం విఫలమైంది. గతంలో చేసినట్టు ఐఎంఎఫ్ నుంచి శ్రీలంక అత్యవసర ఋణం తీసుకోవాల్సింది. కానీ, ఆ పనీ చేయలేదు. ఐఎంఎఫ్ పెట్టే షరతుల వల్ల పొదుపు చర్యలు చేపట్టాలనీ, ప్రజాకర్షక వాగ్దానాల్ని పక్కన పెట్టాల్సి వచ్చినా.. రాజకీయంగా నష్టపోతామనీ పాలకులు ఇష్టపడ లేదు. విదేశీ పర్యాటకుల సంఖ్య మళ్ళీ పెరుగుతుందనీ, ఎగుమతులు పెరుగుతాయనీ శ్రీలంక పాలకులు ఆశ పడుతున్నారు. దాని వల్ల ప్రస్తుత సంక్షోభం సమసిపోయే పరిస్థితి లేదు. తప్పుడు విధానాలతో ఆదాయా న్ని వృథా చేసిన పాలకుల వల్ల కొలంబో కష్టాల కడలిలో మునిగింది. ఇప్పుడక్కడ ఎప్పుడు ఏం జరుగు తుందో తెలియడం లేదు. శ్రీలంకలో చివరకు జ్వరానికి వేసుకొనే పారాసెటమాల్ సహా అనేక ఔషధాల ధరలు 30 శాతంపైనే పెరిగాయి. ఒకప్పుడు పచారీ సరుకులకు 2 వేలైతే, ఇప్పుడు అంతకు మూడు రెట్లు ఎక్కువ చెల్లిస్తే కానీ ఆ మాత్రం ఇంటికి రావట్లేదు. శ్రీలంకలోని ఇలాంటి సామాన్యుల కష్టాల వెనుక పెద్ద కథే ఉంది. 2019లో గొటబయా రాజపక్స శ్రీలంక అధ్యక్షుడయ్యారు. అప్పటికే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. తీవ్రవాదుల దాడులు, రాజకీయ సంక్షోభాలు దెబ్బతీశాయి.

2001 నాటి నుంచి ఎన్నడూ లేనంతగా వృద్ధిరేటు పాతాళానికి పడిపోయింది. కప్పు టీ వంద రూపాయలు... కోడిగుడ్డు 35 రూపాయలు... కిలో చికెన్ వెయ్యి రూపాయలు... పచారీ కొట్ల దగ్గర క్యూలు... రోజూ ఏడెనిమిది గంటల విద్యుత్ కోతలు... నిత్యావసరమైన పాలు, పంచదార, బియ్యానికి రేషన్లు... ఆసియాలోనే గరిష్ఠ స్థాయికి ఆర్థిక ద్రవ్యోల్బణం, ఆహార ద్రవ్యోల్బణం పెరిగిన శ్రీలంకలో పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

పెట్రోల్, కిరోసిన్‌ల కోసం కొండవీటి చాంతా డంత క్యూలో గంటల తరబడి నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆఖరికి ప్రింట్ చేసే కాగితం దిగుమతి చేసుకొనేందుకు విదేశీ మారక ద్రవ్యం కరవై, లక్షలాది స్కూలు విద్యార్థుల పరీక్షల రద్దు చేయాల్సి వచ్చిందంటే ఎంతటి దుర్భర పరిస్థితుల్లో ఉన్నారో గగమనించాలి. స్వాతంత్ర్యం వచ్చిన 1948 నాటి నుంచి ఎన్నడూ లేనంతటి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో శ్రీలంక చిక్కుకున్నది. 2.2 కోట్ల జనాభా ఉ న్న ఈ దక్షిణాసియా దేశం మన ఏపి, తెలంగాణల కన్నా జనాభాలో చిన్నదే అయినా పెద్దపెద్ద విప్తతలను ఎదర్కొంటోంది. ఆదుకొనే దేశాలు, అంతర్జాతీయ సంస్థల కోసం ఆశగా



చూస్తోంది. తరిగి పోతున్న దేశ ఆదాయ నిల్వలు, పెరిగిపోతున్న అప్పుల మధ్య తన ప్రధాన ఋణదాత చైనా మొదలు తాజాగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) దాకా పలువురి సాయం కోరాల్సి వచ్చింది. కరోనా మహమ్మారి కారణంగా ఆదయం తెచ్చిపెట్టే పర్యాటకం రెండేళ్లుగా పడకేయడంతో ఈ దుస్థితి దాపురిం చింది. దాదాపు దశాబ్ద కాలం పాటు పెరుగుతూ వచ్చిన పర్యాటకుల సంఖ్య బాగా పడిపోయింది. ఆ పరిస్థితుల్లో కొత్త అధ్యక్షుడు పన్నులకు కోత పెట్టారు. కరెన్సీ ప్రింట్ చేయడం మొదలెట్టారు. అధ్యక్షుడు, మంత్రులైన ఆయన సోదరులు, మేనల్లుళ్ళ అనాలోచిత చర్యలతో ద్రవ్యోల్బణం హెచ్చింది. పన్ను రాబడి పడిపో యింది. శ్రీలంకను పాలించిన వరుస ప్రభుత్వాలు అధిక వడ్డీ బాండ్లు అప్పు తీసుకున్నాయి. దానికి చైనా, జపాన్ తదితర దేశాల నుంచి తీసుకున్న వందల కోట్ల అప్పులు తోడయ్యాయి. అలా తిరిగి చెల్లించాల్సిన విదేశీ ఋణభారం ఇంతలంతలు అయింది. వేలాది కోట్ల ఖర్చుతో కూడిన మౌలిక వసతి ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం, ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువ కావడంతో శ్రీలంక ఇప్పుడు 600 కోట్ల డాలర్ల వాణిజ్య లోటుతో బండి నెట్టుకొస్తోంది. ముడి చమురు తీసుకొచ్చి నౌకాశ్రయంలో నౌకలు వేచి ఉన్నా, వాటికి చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర డాలర్లు లేని పరిస్థితి ఏర్పడిందంటే అర్థం చేసుకోవచ్చు. బస్సులు ఆగి, ప్రజా రవాణా సైతం స్తంభించే దశకు చేరుకోవడం పాలకుల వైఫల్యం కాక మరోటి కాదు. అధికారం కోసం అడ్డమైన గడ్డితినడం వల్లనే ఈ దుస్థితి దాపురించింది. ఈ సంక్షోభ వేళ సర్కారీ బ్యాంక్ సైతం చేతులెత్తేయడంతో, డాలర్ మారకం విలువ ఇప్పుడు 280 రూపాయల స్థాయికి చేరింది. క్రెడిట్ రేటింగ్‌లో కిందకు జారిపోవడంతో, అప్పులు చేయలేని పరిస్థితి. సహజంగానే ఈ పరిణామాలన్నీ ప్రజల్లో ఆగ్రహావేశాలు రేపాయి. అందుకే దేశంలో ఆందోళనలు చెలరేగాయి. ధర్నాలకు దిగారు. అధ్యక్షుడి ఇంటిముందు నిరసనలు చేపట్టారు. రాజీనామా చేయాలని డిమాండ్చేశారు. అధ్యక్షుడు గద్దె దిగాల్సిందే అంటే అనేక పట్టణాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు తీసారు. కరోనాతో సహా అనేక కష్టాలు మీద పడినప్పటికీ అనేక దేశాలు కుదుట పడుతున్నా శ్రీలంక మాత్రం ఇంకా దుర్భర పరిస్తితుల్లోకి నెట్టబడింది. ఓటేసి ప్రస్తుత శ్రీలంక సర్కారును గద్దెనెక్కించిన వారంతా ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. ఖర్చులకు జీతాలు చాలక, ఉద్యోగస్థులు కూడా కూలీనాలీ చేసుకునే పరిస్తితి దాపురించింది. చాలామంది బతుకుతెరువు కోసం సౌదీ సహా వివిధ దేశాలకు ప్రయాణం కడుతున్రు. పాలకులు చేసిన తప్పులకు ప్రజలు భారీ మూల్యం చెల్లించాల్సి రావడం అన్నది ఇక్కడ మనం చూస్తున్నాం. ఇలాంటి దుస్తితి మనకు కూడా రాకుండా రాష్ట్రాలను కట్టడి చేయగలిగే గట్టి కేంద్రం ఉండాలి. పాలకులు ఇష్టం వచ్చినట్లుగా దుబారా చేయకుండా చూడాలి. ఆర్థికక్రమశిక్షణ విధించాలి. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం డబ్బులు పంచే కార్యక్రమాలకు చెక్ పెట్టాలి. లేకుంటే శ్రీలంకను మంచిన సంక్షోభం మనకూ తప్పదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# పాటల పోటీ

ఒకసారి అడవిలో జంతువులు, పక్షులు కలసి పాటల పోటీని జరపాలని నిర్ణయించుకున్నాయి. ఈ రెండు జాతుల నుండి ఎవరు గొప్పగా పాడతారో తెలుసుకోవాలని అవి అనుకున్నాయి.ఈ పాటల పోటీ నిష్పాక్షికంగా జరగడానికి న్యాయనిర్ణేతగా జంతువులు గానీ, పక్షులు గానీ ఉండకూడదని అవి నిశ్చయించుకొన్నాయి. అందుకే నీటిలో నివసించే చేపను అవి న్యాయనిర్ణేతగా ఉ ండమని కోరాయి.చేప అందుకు సమ్మతించి తాను భూమి పైన ఉండలేనని, అందుకే తాను ఉండేందుకు ఒక నీటి తొట్టెను ఏర్పాటు చేయమని అంది. అందుకు జంతువులు, పక్షులు కూడా అంగీకరించాయి.

ముందుగా జంతువులలో గాడిద పాడింది .దాని పాట విని అన్నీ నవ్వాయి. అప్పుడు సింహం వాటిని మందలించింది .గాడిద చిన్నబుచ్చుకుంది. తర్వాత నక్క పాడింది .అది గట్టిగా ఊళ వేసేసరికి అన్నింటికీ భయం వేసింది. చివరికి దాని పాట అయిపోగానే అవి ఎంతో సంతోషించాయి. నక్క వాటితో తాను బాగుగా పాడినట్లు గొప్పగా చెప్పసాగింది. తర్వాత కాకి పాడింది. అది విని జంతువులు, పక్షులు అన్నీ చెవులు మూసుకున్నాయి. అప్పుడు కూడా సింహం వాటిని మందలించింది. కాకి గొంతు కర్ణకఠోరంగా ఉంది .ఆ తర్వాత కోకిల పాడింది



.కోకిల పాటకు ముగ్ధులైన జంతువులు పక్షులు అన్ని కరతాళధ్వనులు చేశాయి.

న్యాయనిర్ణేత చేప కోకిల పాట విని ఆశ్చర్యంతో కళ్ళు అలాగే తెరిచే ఉంచింది. అది కోకిల గెలిచినట్లుగా ప్రకటించింది. జంతువులు, పక్షులు అన్నీ కోకిలను అభినందించాయి. నక్క మాత్రం తనను తాను పొగడుకొని "నీటిలోని చేపకేం తెలుసులే పాటల రుచి .వాస్తవంగా నేనే గెలిచాను. నా అంత గొప్పగా ఆ కోకిల పాడనే లేదు "అని తనను తాను అభినందించుకుంది. అది విన్న జంతువులు ,పక్షులు అన్నీ నవ్వి "నక్క బావా ! నిన్ను నీవు మెచ్చుకోవడం కాదు .ఎప్పుడైనా మనను ఇతరులు అభినందించాలి. అప్పుడే మన ప్రతిభకు గుర్తింపు వస్తుంది" అని అంది. నక్క వాటి మాటలు లెక్కచేయకుండా "కోకిల చేపకు ఏమో ప్రలోభపెట్టింది. అందుకే దానిని చేప విజేతగా నిర్ణయించింది .వాస్తవంగా నేనే బాగా పాడాను"అని అంది.

అది విన్న జంతువులు, పక్షులు "అలాంటిదేం లేదు .కోకిల చాలా బాగా పాడింది. అదిగో! అందుకే సంతోషంతో మామిడి కూడా పూత పూసింది "అని అన్నాయి . కోకిల మాట్లాడుతూ "నక్క కూడా బాగానే పాడింది .దానికి కూడా నాతో పాటు బహుమతి వస్తే బాగుండు "అని అంది .

అప్పుడు మిగతా జంతువులు" చూశావా !కోకిలకు ఎంత వినయం .తాను బాగా పాడినా గాని నీకు కూడా అది బహుమతి రావాలని కోరుకుంటున్నది.నీ దగ్గర అసూయ తప్ప వినయం లేదు "అని నక్కతో అన్నాయి.

ఇంకా పక్షులు మాట్లాడుతూ " ఓ నక్క బావా! నీవు చేప మీద కూడా అనవసరమైన ఆరోపణలు చేశావు. దానిని న్యాయనిర్ణేతగా ఉండమని మేమందరం బ్రతిమిలాడితే అది ఒప్పుకుంది.అది నేలపై ఉండలేదు కాబట్టే మా పక్షులు, మీ జంతువులు అందరం కలిసి కష్టపడి ఒక తొట్టెను నీటిలో ముంచి, దానిని అందులో చేర్చి ఆ తొట్టెను ఇక్కడకు తీసుకొని వచ్చాం. న్యాయనిర్ణేత నిష్పక్షపాతంగా ఉండాలనే ఉద్దేశంతో మేము మన జంతువులలో గాని, పక్షులలోనుంచి ఎవరు ఉండకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాం. నీవు మాట్లాడిన మాటలకు చేప చాలా బాధపడింది. అది నిద్రించేటప్పుడు కనులు కూడా మూయడం లేదు.నీవు అనవసరంగా దానిపై ఆరోపణలు చేశావు.దానిని బాధపెట్టావు.అది జంతువు కాదు.పక్షి అంతకన్నా కాదు. అటువంటప్పుడు నీకు అన్యాయం ఎలా జరుగుతుంది. అదీకాకుండా ఇక్కడ ఉండి దాని పాటను విన్న మేమందరం కూడా దాని పాటకు ముగ్ధులమై పోయాం. మన ప్రతిభను ఇంకొకరు గుర్తిస్తే మనకు చాలా పేరు వస్తుంది. నీవు ఓడిపోయిన కోపంతో ఏమేమో మాట్లాడావు. అది నీకు తగదు " అని అన్నాయి. ఆ మాటలకు నక్క తన తలను దించుకొని పక్షులతో, జంతువులతో తనను క్షమించమని కోరింది.అంతేకాకుండా నీటి లోని చేప వద్దకు వెళ్లి దానిని కూడా తనను మన్నింపుమని వేడుకుంది.

సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య, ధర్మపురి.
9908554535.

# అసమాన శాస్త్ర పరిశోధకుడు విలియం క్రూక్స్

## ఏప్రిల్ 4... విలియం క్రూక్స్ వర్ధంతి


విలియం క్రూక్స్ ప్రఖ్యాత బ్రిటిష్ భౌతిక, రసాయన శాస్త్రవేత్త. క్రూక్స్ రేడియో వికిరణ మాపకం ఆవిష్కర్త. అయన ఉత్సర్గ నాళం రూపకల్పనకు మార్గదర్శి. థాలియం అనే క్రొత్త మూలకాన్ని కనుగొన్నాడు. రాయల్ కాలేజ్ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్ లో వర్ణపట శాస్త్రం పై విస్తృత పరిశోధనలు చేశాడు. ఆయన తయారుచేసిన ఉత్సర్గ నాళాన్ని క్రూక్స్ నాళం అనికూడా అంటారు. ఆయన పరిశోధనల ఫలితంగా సెలేనియం యొక్క సంయోగ పదార్థములు కనుగొన బడ్డాయి. ఆయన కేంద్రక రేడియో ధార్మికతను అధ్యయనం చేయుటకు ఉ పయోగించే పరికరం ంజూఅత్ష్ముతీఅంఎశీజూవ ను కనుగొన్నాడు. పదార్థం యొక్క స్థితులలో (ఘన, ద్రవ, వాయు) నాల్గవ స్థితి అయిన ప్లాస్మాను కనుగొనుటలో, ఆ స్థితిని గుర్తించుటలో మొదటి శాస్త్రవేత్తగా నిలచాడు. క్రూక్స్ చేసిన పరిశోధనల వల్ల భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

క్రూక్స్ తన జీవన గమనంలో ఒక అంతరిక్ష శాస్త్రవేత్తగా, ఉపన్యాసకునిగా వివిధ ప్రాంతాలలో పనిచేశాడు. భౌతిక, రసాయన శాస్త్రాలలో అనేక పరిశోధనలు చేశాడు. తన పరిశోధన ముఖ్య లక్షణము ప్రయోగముల ద్వారా వివిధ భావనలను, వాస్తవాలను కనుగొనుటగా భావించాడు. ఆయన అభిరుచు లయిన అనువర్తిత భౌతిక శాస్త్రము, ఆర్థిక, ప్రాయోగిక సమస్యలు, మానసిక సంబంధమైన పరిశోధనలు, ఆయనను ఉన్నత వ్యక్తిగా నిలిపింది. ఆయన అనేక అవార్డులు, గౌరవాలను పొందాడు. ఆయన జీవితం ఒక అసాధారణ శాస్త్రీయ కృత్యాలలతో మమేకం అయింది.

సర్ విలియం క్రూక్స్ లండన్ లో 1832 జూన్ 17 లో జన్మించాడు.

1850 నుండి 1854 మధ్య కాలంలో ఆయన కళాశాలలో సహాయకునిగా పనిచేశాడు. అనతి కాలంలో ఆయన కర్బన రసాయన శాస్త్రంలో కాకుండా ఆయనకు ఇష్టమైన రంగంలో ఆయన గురువు విల్‌హెల్‌ం వోన్ హెూఫ్మాన్న్ ప్రేరణతో ప్రవేశించాడు. ఆయన పరిశోధనల ఫలితంగా సెలేనియం యొక్క సంయోగ పదార్థములు కనుగొన బడ్డాయి. ఆయన మొదటి పరిశోధనా పత్రాలను 1851 లో ప్రచురించాడు. ఆయన ఆక్స్‌ఫర్డ్ లో రాడ్‌క్లిఫ్ అబ్సర్వేటరీ విభాగంలో 1854 లో, ఛెస్టర్ డియోసియన్ ట్రయినింగ్ కళాశాలలో 1855లో ఉపన్యాసకునిగా పనిచేశాడు. 1859 లో ఆయన కెమికల్ న్యూస్ అనే విజ్ఞానశాస్త్ర పత్రికను ప్రారంభించాడు. అనేక సంవత్సరాలు ఆ పత్రికలో వివిధ మార్పులు చేస్తూ నిర్వహించి అన్ని విజ్ఞాన శాస్త్ర జర్నల్స్ లో అగ్రగామిగా నిలిపాడు.

1861 లో క్రూక్స్ థాలియం అనే క్రొత్త మూలకాన్ని కనుగొన్నాడు. ఈ మూలకం వర్ణపటంలో ఆకుపచ్చని కాంతిని ఉద్గారం చేయుటను గమనించాడు. గ్రీకు భాషలో



థల్లోస్ అంటే ఆకుపచ్చని ఉద్గారం అని అర్థము. అలా దానికి థాలియం అని నామకరణం చేశాడు. క్రూక్స్ 1871 లో ాావశ్రీవష్ వీవ్ప్రశీసం అఅ జష్ట్రవఎఅఝశ్రీ ాాఆఝశ్రీఎంఅం' అనే ప్రామాణిక గ్రంథాన్ని రచించాడు. ప్రముఖ శాస్త్రవేత్తలైన బున్సెన్, కిర్కాఫ్లు ప్రవేశపెట్టిన వర్ణపట విశ్లేషణ పద్ధతిని ఉపయోగించి క్రూక్స్ అత్యంత ఉత్సుకతతో పరిశోధనలు కొన సాగించాడు. థాలియంను వర్ణపట విశ్లేషణ సహాయంతో కనుగొన్నాడు. ఆ నూతన ఆవిష్కరణ ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చి తెచ్చింది. ఆయన 1863 లో రాయల్ సొసైటీకి ఫెలోగా ఎంపికయ్యాడు.

ఆయన క్రూక్స్ నాళంను అభివృద్ధి చేశాడు. తద్వారా ఋణధృవ కిరణాల ఆవిష్కరణ జరిగింది. ఆయన అనేక పరిశోధనా పత్రాలను వర్ణపట శాస్త్రం పై ప్రచురించాడు. అల్ప పీడనం వద్ద వాయువుల గుండా విద్యుత్ ను ప్రవహింపజేయు పరిశోధనలలో ఆయన అతి తక్కువ పీడనం వద్ద వాయువుల గుండా విద్యుత్ ను ప్రవహింప జేసినపుడు ఋణ ధృవం (కాథోడ్) నుండి కొన్ని కిరణాలు ఉ ద్గారమగు చున్నట్లు కనుగొన్నాడు. వాటికి "ఋణధృవ కిరణాలు" అని పిలిచాడు. యివి ప్రస్తుతం స్వేచ్ఛా ఎలక్ట్రాన్ల ప్రవాహంగా పిలువ బడు తున్నాయి. ప్రస్తుతం ఇవి కాథోడ్ కిరణ నాళాలలో ఉపయోగ పడుతున్నాయి. ఈ ఉ దాహరణల నుండి ఆయన భౌతిక దృగ్విషయాలను అధ్యయనం చేయుటకు ఉ పయోగపడే ఉత్సర్గ నాళాల తయారీలో ప్రసిద్ధి పొందాడు. 1879 లో ఆయన పదార్థం యొక్క స్థితులలో (ఘన, ద్రవ, వాయు) నాల్గవ స్థితి అయిన ప్లాస్మాను కనుగొనుటలో, ఆ స్థితిని గుర్తించుటలో మొదటి శాస్త్రవేత్తగా నిలచాడు.

1880 తర్వాత క్రూక్స్ ప్రైవేటు ప్రయోగ శాలలో తన పరిశోధనలను చేశాడు. 1895 లో విలియం క్రూక్స్ హీలియం నమూనాను గుర్తించాడు. 1903 లో ఆయన తన దృష్టిని రేడియో ధార్మికత దృగ్విషయాలపై నిలిపాడు. యురేనియం – (తర్వాత ప్రొటాక్టీనియంగా పిలువ బడుతున్నది. యురేనియాన్ని రేడియో ధార్మిక పరివర్తన ఆధారంగా వేరుచేయ గలిగాడు. ఉత్తేజిత పరివర్తన ఆధారంగా యురేనియం నుండి రేడియో ధార్మిక విఘటనాన్ని గమనించాడు. అదే సమయంలో ఆయన రేడియో ధార్మిక పదార్థం నుండి వెలువడే "జూ–కణముల"ను కనుగొన్నాడు. ఈ కణాలు జింక్ సల్ఫైడ్ తెరను ప్రభావితం చేయుట గమనించాడు. క్రూక్స్ 1909 లో "డైమండ్స్" అనే చిన్న పుస్తకాన్ని రాశాడు. 1910 లో క్రూక్స్ "ఆర్డర్ ఆఫ్ మెరిట్"ను పొందాడు. ఆయన తన భార్య మరణానంతరం 2 సంవత్సరాల తర్వాత లండన్ లో 4 ఏప్రిల్ 1919 లో మరణించాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## సమస్యలపై నిలదీసినా చలనం లేని కేంద్రం

న్యూఢిల్లీ,ఏప్రిల్4 : సమస్యలపై నిలదీస్తే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ఏ సమస్యను కూడా పట్టించుకోవడం లేదు. ఇందుకు బిజెపితో పాటు, ప్రాంతీయపార్టీలు సైతం అలాగే ఉన్నాయి. దీనికితోడు పరస్పర విమర్శలతో సమస్యలను తప్పుదోవ పట్టించే పనిలో పడ్డాయి. బిజెపిపై ప్రాంతీయ పార్టీలు దుమ్మెత్తి పోస్తుంటే..ప్రాంతీయ పార్టీల పాలనపై బిజెపి విరుచుకుపడుతోంది. ఇకపోతే వివిధ సమస్యలపై ఇటీలవ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దాదాపు పది కార్మికసంఘాల ఆధ్వర్యంలో రెండురోజుల సమ్మె చేసిన..పాలకుల్లో చలనం కానరావడం లేదు. ప్రైవేటీకరణను కచ్చితంగా తిప్పికొడతామనీ, ప్రభుత్వరంగాన్ని కాపాడుకుంటామని సమ్మెలో పాల్గొన్నవారు అన్నారు. బొగ్గునుంచి బ్యాంకింగ్ వరకూ అన్నిరంగాల్లోనూ పాలకుల ప్రైవేటీకరణ దూకుడు శృతిమించుతున్న నేపథ్యంలో కార్మికవర్గం మరింత పోరాటపటిమను ప్రదర్శిస్తున్నది. బొగ్గు, ఉక్కు, చమురు, టెలికాం, పోస్టల్, బ్యాంకులు, బీమా తదితర రంగాలకు చెందిన కార్మికులు తమ సంస్థలను రక్షించుకోవడానికి కలసికట్టుగా కదిలారు. కేంద్రప్రభుత్వ విధానాలు దేశానికి ఎంత ప్రమాదకరమైనవో చెప్పడానికి కూడా ఈ సమ్మె ఉపకరించిందని కార్మిక నాయకులు నమ్ముతున్నారు. ఎన్నో త్యాగాలతో, దశాబ్దాలపాటు పోరాడి సాధించుకున్న హక్కుల్ని హరించి, ప్రజల ఆస్తిపాస్తులను బడాపారిశ్రామికవేత్తలకు చవుకగా కట్టబెడుతున్న విధ్వంసకరమైన విధానాలవల్ల దేశంలో విస్తృత ప్రజానీకం సంతోషంగా లేదనీ, ఎవరి బతుకులకూ ఇప్పుడు భద్రతలేకపోయిందనీ కార్మిక నేతలు అంటున్నారు. సమ్మె సందర్భంగా ఆయా రంగాలకు చెందిన కార్మికుల నినాదాలు పాలకుల చెవికి ఎక్కలేకపోయింది. కార్మికులను కనీసం మనుషులుగా గుర్తించని వాతావరణం క్రమంగా పెరిగిపోతోంది. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు నీరుగారిపోతున్నాయి. సులభతరవాణిజ్యం పేరిట కార్మికులను వెట్టిబానిసలుగా మార్చివేసే ప్రయత్నం జరుగుతోంది. చివరకు రక్షణరంగానికి కూడా భద్రతలేకుండాపోయింది. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను కార్పొరేషన్లుగా మార్చేశారు, కీలకమైన రక్షణపరిశోధనాసంస్థలను కూడా వేలంలో అమ్మేస్తున్నారు. సామాన్యుడికి జీవితకాలపు ధీమా ఇచ్చిన జీవితబీమా కూడా అంతర్జాతీయమార్కెట్లో వేలానికి నిల్చుంది. మోదీ ఏలుబడిలో లక్షలకోట్ల ప్రభుత్వాస్తులు ప్రైవేటుపరం అయ్యాయి. ఆత్మనిర్భరత అన్నది మాటవరుసకే తప్ప, స్వావలంబన యత్నాలు ఏ కోశానా కనిపించడం లేదు. మూడంకెల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థల సంఖ్యను రెండంకెల్లోకి తెస్తామని పార్లమెంటులోనే ప్రకటించిన ఘనత ఈ ప్రభుత్వానిది. అప్పులు ఎగ్గొట్టిన కుబేరులనుంచి రాబట్టగలిగింది మాత్రం లేకపోయింది. ఓ నాలుగు కీలకమైన రంగాల్లో ప్రభుత్వం నామమాత్రపు వాటాను ఉంచుకొని మిగతాదంతా అస్మదీయులకు అమ్మేసేందుకు ఏవేవో కొత్తపేర్లు తెరమీదకు వస్తున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారిని ఇంకా నిరుపేదలుగా మార్చి, ఒకశాతం కుబేరులను మరింత పెంచిపోషించే విధానాలు అమలుజరుగుతున్నాయి. ఒకపక్కన ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు తెగన మ్ముతూ మరోపక్కన దేశభక్తులమని చెప్పుకుంటున్నవారిని నిలదీసేందుకూ, దూకుడును నిరోధించేం దుకూ చేపట్టిన ఈ సమ్మె విజయవంతం అయ్యింది. అయినా పాలకుల్లో మాత్రం చలనం కానరావడం లేదు. పార్లమెంటు ఉభయసభల్లోనూ సమ్మె గురించిన ప్రస్తావనలు జరిగాయి.

## రామో విగ్రహవాన్ ధర్మః ( ఆధ్యాత్మిక చింతన

భద్రాద్రి,ఏప్రిల్4 ): రామో విగ్రహవాన్ ధర్మః అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు రాముడని ప్రతీతి. ఓ వ్యక్తి గురించి చెబితే.. ఆయనకేంటీ.. సాక్షాత్తు శ్రీరామచంద్రుడని అంటుంటాం. మంచి కుమారుడు ఎవరంటే..? గొప్ప రాజు పేరు చెప్పమంటే? ఇంకెవరు.. రాముని పేరే చెబుతారు. భర్త గురించి చెప్పాలంటే.. రాముడ్ని మించిన పోలిక ఉంటుందా? ఇలా అన్ని లక్షణాలు, సుగుణాలు ఆయనలో ఉ న్నాయి కాబట్టే సదా ఆచరణీయుడు, స్మరణీయుడు అయ్యాడు. షోడశ గుణాలు కలిగిన వ్యక్తి.. ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా? అంటూ వాల్మీకి మహర్షి, బ్రహ్మ మానస పుత్రుడైన నారుదుడ్ని ప్రశ్నిస్తాడు. అందుకు బదులుగా.. భూలోకంలో సంచరిస్తున్న శ్రీరాముడి గురించి వివరిస్తాడు. ఆ లక్షణాలు ఆచరించినా వారెవరైనా సరే.. ఈ లోకంలో కీర్తి పొందుతారు. సుగుణాల సంపన్నుడిలా చరిత్రలో నిలిచిపోతారు. చిన్న చిన్న కారణాలకే కుంగిపోయి, నిరుత్సాహపడే ప్రతి వ్యక్తి శ్రీరాముడ్ని చూసి నేర్చుకోవాల్సిన లక్షణం.. స్థితప్రజ్ఞత. దశరథ మహారాజు రాముడ్ని పిలిచి రేపే నీ పట్టాభిషేకం అని చెప్పగానే, సరే అంటాడు రాముడు. ఆ కాసేపటికే.. కైకేయి.. రామా నీవు వనవాసం చేయాలని చెబుతుంది. ఆ క్షణం కూడా అంతే శాంత స్వభావంతో సరే అంటాడు రామచంద్రుడు. అనవసర కోపానికి పోకుండా వనవాసం చేయడానికి బయలు దేరుతాడు. సాయం చిన్నదో.. పెద్దదో, చేసిన ఉపకారానికి కృతజ్ఞతా భావంతో రాముడు, జటాయువు పక్షికి అంత్యక్రియలు నిర్వహిస్తాడు. శత్రువు సోదరుడైన విభీషణుడు శరణు కోరివస్తే.. ఆశ్రయం కల్పిస్తాడు. శరణు ప్రసాదిస్తాడు. బద్ధ శత్రువులైనా.. సాయం అడిగితే సహాయం అందించాలి. ఈ కొన్ని ఉదాహరణలు చాలు రాముడి గుణ సంపత్తి ఎలాంటిదో చెప్పడానికి.. అందుకే 'మూర్తీభవించిన ధర్మమే రాముడు' అని అంటారు



# టీచర్లు, పిల్లలు స్కిల్స్ అప్‌డేట్ చేసుకోవాలి

## లేకుంటే వెనకబడి పోతామని గుర్తించాలి
## తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్4: ప్రతి విద్యార్థి, టీచర్.. స్కిల్, అప్ స్కిల్, రీ స్కిల్ అనే మంత్రాన్ని మరిచిపోకూడదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అప్‌డేట్ కావాలని, అప్ స్కిల్, రీస్కిల్ చేసుకోకపోతే వెనుకబడిపోతామని కేటీఆర్ పేర్కొన్నారు. గోల్కొండ పరిధిలోని తారామతి బారాదరి రిసార్ట్‌లో తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2021-22 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన వివిధ ఆవిష్కరణలను మంత్రులు పరిశీలించారు. విద్యార్థుల ఆవిష్కరణలను ఆసక్తిగా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కరోనా తర్వాత చాలా పెద్ద ఎత్తున విద్యాశాఖ నేతృత్వంలో, ఐటీ శాఖ సహకారంతో చేసిన ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. చిన్న పిల్లల్లో సృజనాత్మకత అధికంగా ఉంటుంది. చాలా ప్రయోగాలు చేస్తుంటారు. వేసవి సెలవుల్లో మా అమ్మమ్మ ఊరికి వెళ్లినప్పుడు.. చిన్న చిన్న ప్రయోగాలు చేసేవాళ్లం. చిన్న చిన్న బల్బుల్లో ఫిలమెంట్ తీసేసి, నీళ్లు పోసి, రకరకాల కలర్లు వేసి రిఫ్లెక్టింగ్ చేసేవాళ్లం. ఆ మాదిరిగానే చాలా మంది చిన్న పిల్లలు ప్రయోగాలు చేసి, అందులో కొత్త అంశాన్ని తెలుసుకోవాలనే ఉత్సాహం, ఉత్సుకతతో ముందుకు వెళ్తుంటారని కేటీఆర్ తెలిపారు. మూడు నాలుగేండ్ల కింద జపాన్‌లోని సుజుకి కంపెనీ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లాం. సుజుకి మ్యూజియం చూపించారు. అక్కడ తిరుగుతుంటే.. మొదటి బైక్ తయారీ వివరాలు కనిపించాయి. అవన్నీ చూసుకుంటూ వస్తున్నాం. రెండు, మూడు తరగతులకు చెందిన 30 నుంచి 40 మంది స్కూల్ పిల్లలు ఆ మ్యూజియంలో తిరుగుతున్నారు. వారందర్నీ అక్కడి తిప్పి చూపిస్తున్నారు. ఆ పిల్లలు ఏం పరిశీలిస్తున్నారో అర్థం కాక అక్కడ పని చేస్తున్న ఎగ్జిక్యూటివ్‌ను అడిగాను. గమనించాలని వారు సూచించారు. వెండింగ్ మిషిన్స్‌ను పిల్లలు పరిశీలిస్తు న్నారు. ఒక వస్తువు తయారీకి సంబంధించిన వివరాలను చూపిస్తున్నారు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. ఆ దేశంలో భూకంపాలు, సునామీలు ఉంటాయి. ప్రకృతి అనుకూలతలు లేవు. సరిగా నీళ్లు ఉండవు. ఇవన్నీ లేకున్నప్పటికీ వారికి బ్రెయిన్ పవర్ ఉంది. ఆసియా ఖండంలోనే ఒక శక్తిగా, ఆర్థికంగా ఎదిగారు. జపాన్ పిల్లలకున్న సృజనాత్మకతను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. మన పిల్లలకు బియ్యం ఎక్కడ్నుంచి వస్తాయో తెలియదు. పాల ఉత్పత్తి కూడా తెలియదు. చిన్నప్పుడే తల్లిదండ్రులు వారిని డాక్టర్, ఇంజినీర్ అవుతావా? అని అడిగి మూస ధోరణిలో వెళ్తారు. సహజంగా ఉండే తెలివికి పదును పెడితే.. మీరు ఒకరి దగ్గర పని చేయడం కాదు.. మీరే వందల వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంది. అందుకే తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశాం. పిల్లలకు ఇష్టమున్న కోర్సులను చదివించాలని కేటీఆర్ సూచించారు. ఇన్నోవేషన్‌కు పెద్దపీట వేస్తున్నాం. రూరల్, సోషల్ ఇన్నోవేటర్లు ముందుకు రావాలి. టెక్నాలజీకి సంబంధించి టీ హబ్ ఏర్పాటు చేశాం. హార్డ్ వేర్‌కు సంబంధించి టీ వర్క్స్ ఏర్పాటు చేసుకున్నాం. మహిళా పారిశ్రామికవేత్తల కోసం వీహబ్



అందుబాటులోకి తెచ్చాం. ఇన్నోవేషన్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నాం. ఇండస్ట్రీని సైంటిఫిక్ ల్యాబ్‌లను ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు రిచ్ అనే సంస్థను ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్తగా యూత్ హబ్ ను ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఈ యూత్ హబ్‌ను రూ. 6 కోట్ల ఫండ్‌తో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయి. టీచర్ ఇన్నోవేషన్ పోర్టల్‌ను ప్రారంభించుకున్నాం. మన ఊరు -మన బడి కార్యక్రమం కింద 12 రకాల అంశాలను ప్రవేశపెట్టాం. అదనపు తరగతి గదులు, ఫర్నీచర్, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్ ఇవ్వబోతున్నాం. కరోనా సమయంలో తలెత్తిన ఇబ్బందులు భవిష్యత్‌లో రాకుండా అత్యుత్తమ బోధన అందించేందుకు డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నాం. మన ఊరు మన బడి దేశానికే ఆదర్శంగా నిలవబోతుందన్నారు. కొత్త పోకడలు పోతున్న విద్యా వ్యవస్థ పట్ల టీచర్లకు కూడా అవగాహన కల్పించాలని కేటీఆర్ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ లో శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా రూపాంతరం చెందే పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పని చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వారిలో ఉన్న ఆలోచనాశక్తికి అభినందనలు తెలియజేస్తున్నాను. విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తిని వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. పేదరికంలో ఉన్న పిల్లలను ప్రోత్సహించాలని సీఎం కేసీఆర్ చెబుతుంటారు. యునిసెఫ్ సహకారంతో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాల న్నారు. సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నాం. ఇవాళ విజేతలుగా నిలిచిన విద్యార్థులందరూ భవిష్యత్‌లో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.

# పబ్ చీకటి వ్యవహారాలపై పోలీసుల ఆరా

## డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసుల గుర్తింపు
## మొత్తం నలుగురు నిందితులపై కేసు నమోదు
## దొరికినవారంతా కాంగ్రెస్, బీజేపీ వారే
## ఇరుపార్టీల నేతలపై మండిపడ్డ ఎమ్మెల్యే బాల్కసుమన్



హైదరాబాద్,ఏప్రిల్4: హైదరాబాద్‌లోని పుడింగ్ అండ్ మింగ్ పబ్ ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గతంలో కూడా బర్త్ డే పార్టీలకు డ్రగ్స్ సప్లై చేసినట్లు ఆధారాలు దొరికాయి. పోలీసుల తనిఖీలు లేకపోవడంతో 24 గంటకు మద్యం సప్లై.. డ్రగ్స్ అందుబాటులో ఉంచి.. కస్టమర్లను ఆకర్షించినట్లు పోలీసులు గుర్తించారు. పబ్ నిర్వాహకుడు అభిషేక్, మేనేజర్ అనిల్‌లను సుదీర్ఘంగా విచారించిన పోలీసులు..వైద్య పరీక్షల అనంతరం అర్ధరాత్రి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఇద్దరికీ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో వాళ్లిద్దర్ని తిరిగి బంజారాహిల్స్ పీఎస్‌కు తీసుకొచ్చారు. చంచల్‌గూడ జైలుకి తరలించనున్నారు. ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో మరొకరిని నిందితులుగా చేర్చారు. మొత్తం నలుగురు నిందితులపై కేసు నమోదు చేశారు. వాళ్లే అనిల్, అభిషేక్, కిరణ్ రాజ్, అర్జున్. నిన్నటి వరకు ముగ్గురినే నిందితులుగా గుర్తించారు. సోమవారంనాడు కొత్తగా కిరణ్ రాజ్ సీన్ లోకి వచ్చారు. పబ్‌కి లీగలైజర్‌గా కిరణ్ రాజ్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న అర్జున్ విరమచినేని, కిరణ్ రాజ్ కోసం గాలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన అనిల్, అభిషేక్‌ను మరికొద్ది సేపటిలో రిమాండ్‌కు తరలించనున్నారు. ఇకపోతే . పబ్‌లో డ్రగ్స్ అమ్మడమే కాదు.. మైనర్లకు మద్యం అమ్మినట్టు తేలింది.పోలీసుల రెయిడ్‌లో దొరికిన వాళ్లలో ఆరుగురు మైనర్లు ఉన్నట్టు గుర్తించారు పోలీసులు.

పబ్ మెయింటెనెన్స్‌లో హైటెక్ టెక్నాలజీ ఉపయోగించారు. పబ్‌లోకి ఎవరికి పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. లక్ష రూపాయల డిపాజిట్ చేస్తేనే యాప్ యాక్సిస్‌కు పర్మిషన్ ఉంటుంది. యాప్‌లో వచ్చిన ఐడీ చూపిస్తేనే పబ్‌లోకి ఎంట్రీ ఇస్తారు. పామ్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని క్షిఖ వచ్చిన వారికి మాత్రమే పబ్‌లో అనుమతి ఉంటుంది. డ్రగ్స్ కోసం మరో యాప్ తో పాటు వాట్సప్ గ్రూప్ పెట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది. పబ్‌లో ఏమేం జరుగుతుంది? ఎవరెవరు వస్తున్నారు? డ్రగ్ వినియోగం జరుగుతుందా? సెలబ్రిటీలు, ప్రముఖులు ఎవరెవరు వస్తారనే కోణంలో ఆరాతీశారు. అర్ధరాత్రి తర్వాత వాళ్లందర్నీ విచారించి వదిలేశారు. 2వ తేదీ రాత్రి రాడిసన్ బ్లూ హోటల్ లోని పబ్ లో జరిగిన రేవ్ పార్టీలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల పిల్లలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ.. ఈ పబ్ ను నిర్వహిస్తున్నవారు బీజేపీ, కాంగ్రెస్ నేతల సన్నిహితులేనని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పిల్లలు ఎంత పెద్ద వారు అయినా పోలీసులు వదిలి పెట్టకూడదన్నారు. గతంలో హైదరాబాద్ లో ఉన్న పేకాట క్లబ్ లు అన్ని కాంగ్రెస్ నాయకులవి అని, రేవంత్ రెడ్డి ఎవరిని ఉరి తీయాలో ఇప్పుడు చెప్పాలి.. తన మేనల్లుడు ను ఉరి తీయాలా అని ఆయన ప్రశ్నించారు. సైకో సంజయ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, మద్యం మత్తులో, డ్రగ్స్ మత్తులో ఊగుతున్నది, సాగుతున్నది బీజేపీ కాంగ్రెస్ నాయకులు, వారి పిల్లలేనని ఆయన విమర్శించారు. ఇలాంటివి బంద్ చేయకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదన్నారు. పార్టీ లో ఎక్కువ ఉన్నది బీజేపీ కాంగ్రెస్ నాయకుల పిల్లలేనని, శ్రీరంగ నీతులు మాట్లాడుతున్న వారిని తెలంగాణ సమాజం గుర్తిస్తోంద న్నారు. ప్రభుత్వం ఎంత దూరం అయినా వెళ్తుందని, డ్రగ్స్ మత్తులో నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారన్నారు. హైదరాబాద్ ఇమేజ్ ను పడగొట్టే పనులు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బంద్ చేయాలన్నారు.

# ప్రధాన్ మంత్రి జన్‌థన్ లూట్ యోజన

### గ్రాఫిక్‌తో కూడిన ట్వీట్ చేసిన రాహుల్
### 2014 నాటి పెట్రో ధరలను పోలుస్తూ వివరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్4: దేశంలో రోజువారీ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ పోతుండటంపై మోదీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. 'ప్రధాన్ మంత్రి జన్ థన్ లూట్ యోజన' అనే శీర్షికతో గ్రాఫిక్‌తో కూడిన ఓ ట్వీట్‌ను ఆయన షేర్ చేశారు. 2014 మేలో బైకు, కారు, ట్రాక్టర్, కారు వంటి వాహనాల్లో ఇంధనం ఫుల్ ట్యాంక్ ధరను, ఇప్పటి ధరతో ఇందులో పోల్చారు. రాహుల్ విడుదల చేసిన గ్రాఫిక్ లెక్కల ప్రకారం 2014లో స్కూటర్/బైక్ ఫుల్ ట్యాంక్ ఇంధనం ధర రూ.714. అది ప్రస్తుతం రూ.1,038కి చేరింది. కారు ఫుల్‌ట్యాంక్ ధర అప్పట్లో రూ.2.856, ప్రస్తుతం రూ.4,141. ట్రాక్టర్ ఫుల్ ట్యాంక్ ఇంధనం ధరం అప్పట్లో రూ.2,749, ప్రస్తుతం రూ.4,563. దీనిని 'ప్రధాన్ మంత్రి జన్ థన్ లూట్ యోజన'గా రాహుల్ ఆ ట్వీట్‌లో అభివర్ణించారు.దీనిపై కాంగ్రెస్ ప్రతినిధి రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా



మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వ హయాంలో ద్రవ్యోల్బణ విషాదంతో ప్రతి రోజు మొదలవుతోందని, ఇవాళ ఉదయం ఇంధనం దోపిడీతో, పెట్రోల్, డీజిల్ ధర లీటర్‌కు 40 పైసల పెంపుతో మొదలైందని అన్నారు. సీఎన్‌జీ మరింత ప్రియంగా మారి కిలోకు రూ.2.50 పెరిగిందని, రెండు వారాల్లో పెట్రోల్, డీజిల్ ధర రూ.8.40 పెరిగిందని చెప్పారు. బీజేపీకి ఓటు వేయడాన్ని ద్రవ్యోల్బణానికి ఇచ్చిన తీర్పుగా ఆయన విమర్శించారు. మరోవైపు, ఇంధనం ధరలను ప్రభుత్వం నిరంతరాయంగా పెంచుకుంటూ పోతుండంపై చర్చ జరపాలంటూ విపక్ష ఎంపీలు సోమవారంనాడు రాజ్యసభలో నిరసనలకు దిగారు. దీంతో సభా కార్యక్రమాలను చైర్మన్ వాయిదా వేశారు. పలువురు విపక్ష సభ్యులు ఇచ్చిన నోటీసులు చైర్మన్ వెంకయ్యానాయుడు తోసిపుచ్చారు. రెండు సార్లు సభ వాయిదా పడి మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ సభ్యులు తమ డిమాండ్‌పై పట్టుబట్టడంతో అధ్యక్ష స్థానంలో ఉన్న సస్మిత్ పాత్ర సభను రేపటికి వాయిదా వేశారు.

# పెట్రోధరలతో వాహనదారుల ఆందోళన

### వాహనాలు తీయాలంటేనే భయమేస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్,ఏప్రిల్4: వరుసగా పెట్రో ధరలు పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం వాహనదారులపై మోయలేని భారం వేస్తున్నది. దీంతో వాహనాలు తీయాలంటేనే భయమేస్తోందని వాపోతున్నారు. భారీగాపెరుగుతున్న ధరలతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. వరుసగా చమురు ధరలు పెంచుతూ సామాన్యుల జేబులు గుల్ల చేస్తున్నది. మార్చి 22న ప్రారంభమైన ధరల మోత కొనసాగుతూనే ఉన్నది. ఆదివారం పెట్రోల్‌పై 91 పైసలు, డీజిల్‌పై 87



పైసల చొప్పున పెంచిన చమురు కంపెనీలు తాజాగా 40 పైసలు వడ్డించాయి. దీంతో గత 14 రోజుల వ్యవధిలో ఇంధన ధరలు పెరుగడం ఇది పన్నెండోసారి. మొత్తంగా లీటర్ పెట్రోల్‌పై రూ.9.44, డీజిల్‌పై రూ.9.10 పెరిగింది. తాజా పెంపుతో న్యూఢిల్లీలో పెట్రోల్ ధర రూ.103.81, డీజిల్ రూ.95.07కు చేరింది. ముంబైలో పెట్రోల్‌పై 84 పైసలు పెరగడంతో రూ.118.83కు పెరగగా, డీజిల్‌పై 43 పైసలు అధికమవడంతో రూ.103.07కు చేరింది. ఇక హైదరాబాద్‌లో పెట్రోల్‌పై 45 పైసలు, డీజిల్‌పై 43 పైసల చొప్పున వడ్డించాయి. దీంతో లీటరు పెట్రోల్ ధర రూ.117.68కి, డీజిల్ రూ.103.75కి చేరింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సోమవారం నుంచి 10వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం గత 11 రోజుల నుంచి పథకం ప్రకారం ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరగ్గొడుతున్నదని ధ్వజమెత్తారు. చమురు కంపెనీలతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా ధరలు పెంచుకొనే వెసులుబాటు కల్పించారని మండిపడ్డారు. సకల జనులపై తీవ్ర ప్రభావాన్ని చూపే ధరల పెరుగుదలను సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు వారం రోజులపాటు అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో వినూత్న పద్ధతుల్లో నిరసన చేపట్టామని అన్నారు.

# స్వాతంత్ర్య పోరాట ఘట్టాలపై ఎగ్జిబిషన్

న్యూఢిల్లీ,ఏప్రిల్4( స్వాతంత్ర్య పోరాటం ఘటనలపై ఢిల్లీలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. నాటి పరిస్థితులు, సమరయోధుల ధైర్య సాహసాలు, త్యాగాలను స్పష్టంగా తెలుసుకుని స్ఫూర్తి పొందేలా ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నారు. ఢిల్లీలో ఎడ్యుకేషన్ మినిస్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ను లోక్సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు. ఎగ్జిబిషన్ లో 1751 నుంచి 1947 వరకు జరిగిన స్వాతంత్ర్య పోరాటం సంఘటనలకు చెందిన అరుదైన చిత్రపటాలను ఏర్పాటుచేశారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల పోరాటాలు... వారి త్యాగాలను ఫొటోల రూపంలో ప్రదర్శించారు.

## తెలంగాణలో పండించిన ధాన్యాన్ని కేంద్రం
# కొనాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

అన్ని విషయాల్లో చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, దేశానికి అన్నం పెట్టె రైతన్న కడుపుకొట్టే చట్టాలను బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్నదని ఆయన



మండిపడ్డారు, దేశంలో ఉన్న రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణ రాష్ట్రనికి ఓ న్యాయమా అని ఆయన నిలదీశారు, కొత్త రాష్ట్రమైన తెలంగాణలో వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక ప్రాధాన్యతను ఇచ్చారని ఆయన అన్నారు, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా పథకాల వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల పట్ల ఆయనకున్న ప్రేమను చూపారని అన్నారు,దేశంలో నాణ్యమైన,24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు,కరోనా సంక్షోభంలోను సంక్షేమాన్ని ఇచ్చిన ప్రభుత్వం టీఆరెస్ అన్నారు, తెలంగాణ రైతాంగం కేసీఆర్ పక్షానే ఉంటుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు పంట మార్పిడికి సిద్ధమైందని ఆయన అన్నారు, కేంద్ర బిజెపి నాయకులు ఓ మాట, రాష్ట్ర బిజెపి నాయకులు ఓ మాట మాట్లాడి రైతులను అయోమయానికి గురి చేస్తుందని విరుచుకుపడ్డారు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ ఒక చీటర్ అని, మైక్ లు కనిపిస్తే ఆయనకు పూనకమొస్తుందని ఎద్దేవా చేశారు, బిజెపి, కాంగ్రెస్ నాయకులవి దొంగ నాటకాలని వారి ఆటలు తెలంగాణలో సాగవని ఆయన తెలిపారు,బిజెపి నాయకులకు తెలంగాణ రైతుల మీద నిజమైన ప్రేమ కేంద్రాన్ని ఒప్పించి ధాన్యం కొనుగోలు చేయించాలని ఆయన సవాల్ విసిరారు,తెలంగాణలో పండించిన పంటను కొనుగోలు చెయ్యాలని, కోనుగోలుపై స్పష్టమైన హామీ వచ్చే వరకు కెసిఆర్ నాయకత్వంలో కేంద్రం మెడలు వంచేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత -సత్యనారాయణ, వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, ఎంపీపీ మారు సాయి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మార్గం గంగాధర్, వార్డు సభ్యులు సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరుకు ధీటుగా హైదరాబాద్

### కర్నాటక కాంగ్రెస్ నేత శివకుమార్ ఛాలెంజ్‌పై స్పందన
### సవాల్‌ను స్వీకరిస్తున్నానన్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్4: ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఇప్పుడు హైదరాబాద్ ఓ గ్లోబల్ సెంటర్ అని దీనిని నిజం చేస్తున్నందుకు గర్వంగా ఉందని మంత్రికెటిఆర్ అన్నారు. మేటి ఐటీ కంపెనీలకు తెలంగాణ సర్కార్ కల్పిస్తున్న సౌకర్యాలతో హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచిందన్నారు.. నిజానికి ఒకప్పుడు ఐటీ అంటే బెంగుళూరే. ఇండియన్ సిలికన్ వ్యాలీ అనేవారు. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న పరిణామాలు.. హైదరాబాద్‌ను ఐటీ సిటీగా మార్చేశాయి. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్, కర్నాటక




కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ మధ్య ట్విట్టర్ వేదికగా ఆసక్తికర చర్చ జరిగింది. బెంగుళూరులో మౌళిక సదుపాయాలు సరిగా లేవని కొన్ని రోజుల క్రితం ఖాతాబుక్ సీఈవో తన ట్విట్టర్ అకౌంట్‌లో ఫిర్యాదు చేశారు. దానికి మంత్రి కేటీఆర్ బదులిస్తూ.. మీరంతా హైదరాబాద్‌కు రావొచ్చు అని, ఇక్కడ ఉత్తమ సదుపాయాలున్నట్లు ట్వీట్ చేశారు. ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఇంక్లూజివ్ గ్రోత్‌పై తమ ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో తెలిపారు. అయితే ఆ ట్వీట్‌కు ఇవాళ కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ కౌంటర్ ఇచ్చారు. మీ ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నామని, 2023లో కర్నాటకలో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, మళ్లీ బెంగుళూరుకు పూర్వ ఐటీ వైభవాన్ని తీసుకురానున్నట్లు ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌కు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. శివకుమార్ అన్నా.. కర్నాటక రాజకీయాల గురించి అంతగా తెలియదని, అక్కడ ఎవరు గెలుస్తారో చెప్పలేనని, కానీ మీరు విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ రిప్లై ఇచ్చారు. దేశ యువత, సౌభాగ్యం కోసం ఉద్యోగాల కల్పన ద్వారా హైదరాబాద్, బెంగుళూరు నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని మంత్రి కేటీఆర్ అన్నారు. మౌళిక సదుపాయాల కల్పన, ఐటీ, బీటీలపై ఫోకస్ పెడుదామని, కానీ హలాల్, హిజాబ్ లాంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో తెలిపారు.

# ధాన్యం కొనేవరకు బిజెపిని నిలదీస్తుంటాం

### బూర్గుంపహాడ్ ఆందోళనలో మంత్రి పువ్వాడ

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్4: కేంద్రం మెడలు వంచైనా తెలంగాణ ధాన్యం కొనిపిస్తామని రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ వడ్లు కొనే వరకు కేంద్రంలోని బీజేపీని, రాష్ట్ర బీజేపీ నాయకుల్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యపు ధోరణికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో టీఆర్ఎస్ పిలుపు మేరకు రైతులు, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జిల్లాలోని బూర్గంపహాడ్ మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలో విప్ రేగా కాంతారావుతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

రెండేళ్లుగా కేంద్రంలోని మోడీ బీజేపీ తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనేందుకు ఆటంకాలు సృష్టి స్తోందన్నారు. తెలంగాణ ధాన్యాన్ని కొనాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ని మంత్రుల బృందం కలిస్తే వడ్లు కొనమని తెగేసి చెప్పారన్నారు. కేంద్రమంత్రి కండ కావరంతో తెలంగాణ ప్రజలు నూకలు తినాలని అవమానిస్తే ఇక్కడి బీజేపీ నాయకుల సప్పుడు చేయట్లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతులను రెచ్చగొట్టి వరి వేయించిన బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎక్కడా..అని ప్రశ్నించారు.
÷శింద్రం వడ్లు కొనేంత వరకు ఉద్యమిస్తామన్నారు.

# మిగిలిన బిడిఎస్ సీట్లకు కౌన్సిలింగ్

వరంగల్,ఏప్రిల్4(ఆర్ఎన్):రాష్ట్రంలోని బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్లకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించ నున్నారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం మాప్ అప్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దంత కళాశాలల్లో బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్లకు ఇప్పటికే రెండు విడతల కౌన్సిలింగ్ పూర్తి అయింది. కన్వీనర్ కోటలో ఇంకా మిగిలిపోయిన ఖాళీలను ఈ మాప్ అప్ రౌండ్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 5 న మధ్యాహ్నం 3 గంటల వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. గత విడత కౌన్సిలింగ్‌లో సీట్ అలాట్ అయి జాయిన్ కాకపోయినా, చేరి డిస్ కంటిన్యూ చేసినా అదే విధంగా అల్ ఇండియా కోటాలో ఇప్పటికే సీటు పొందిన అభ్యర్థులు ఈ కౌన్సిలింగ్ కు అనర్హులు. ఇతర వివరాలకు లిలిలి.÷ఖనిసబీఠబ.బ్గి÷జీనిణజీనిజీ.ఐనీల .తిని వెబ్ సైట్లో సంప్రదించాలని యూనివర్శిటీ వర్గాలు సూచించాయి.



జనగామ జిల్లా రఘునాథ్ పల్లి బస్టాండ్ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల కమిటీ సభ్యులు సులిగల రవి, కడారి ఐలయ్య, నాయకులు వంగ సత్తిరెడ్డి, గొలనుకొండ చక్రపాణి, కుమ్మరి కుంట్ల దాసు, షాగా సాంబరాజు, గొడుగు కోనయ్య, సోమ చారి, కడారి ఐలయ్య.

## ఎంపీ నిధులతో కళ్యాణ మండపం కు భూమి పూజ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 04 ( ప్రజామంటలు): మండలంలోని ములరాంపూర్ గ్రామలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ నిధుల నుండి 24.75000 మంజూరు చేసిన విషయం తెల్సిందే, అందులో భాగంగా ఉదయం కల్యాణ మండపం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ సుంచు సంతోష్ మాట్లాడుతూ.... సంతోషం వక్తం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముక్య ఆడితిగా బీజేపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ జె ఎన్ వెంకట్ పాల్గొన్నారు. మరియు మండల అద్యక్షులు బట్టు జకరయ్య, మండల ఇంచార్జి ఇల్లేందుల శ్రీనివస్, జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీదర్ రెడ్డి, గంప శ్రీనివాస్. దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల ప్రదాన కార్యదర్శి. సుంచు రణదీర్, ఉప సర్పంచ్ నర్సారెడ్డి, సుశాంత్, రాజేష్, రాజారెడ్డి, మురళి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాచరిక పాలనకు చరమగీతం పాడుతాం



జనగామ ఏప్రిల్ 04 ( ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రానికి చేరిన రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి విద్యార్థి ప్రచార బస్సు యాత్ర. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా భారత రాజ్యాంగాన్ని మార్చాలంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాచరిక నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతామని ఏప్రిల్ 9న లక్షలాది మందితో యుద్ధభేరి మోగిస్తూ కేసీఆర్ ను రాజకీయంగా ఓడించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం.ఎస్.ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి మార్చి 12వ తారీకున ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి విద్యార్థి ప్రచార బస్సుయాత్ర 23వ రోజు లో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథ్ పల్లి మీదుగా జనగామ జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఈ యాత్రకు ఎం.ఎస్.ఎఫ్, ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్, విహెచ్పిఎస్, కవులు, రచయితలు, మరియు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ ప్రజాస్వామిక వాదులు ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర ప్రతినిధులను పూలమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తిప్పారపు లక్ష్మణ్, కొయ్యడ మల్లేష్, రెడ్డి రత్నాకర్ రెడ్డి, జి.కృష్ణ, జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య, అవిలయ్య, కన్నారపు పరశురాములు, రాగల్ల ఉపేందర్, సుధాకర్ ఇనుముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వడ్ల కోసం కదిలిన గులాబీ దండు



కథలాపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): యాసంగి వడ్లకోసం కదిలిన కథలాపూర్ గులాబీ దండు ధర్నాకు దిగింది. యాసంగి వడ్లు కేంద్ర ప్రభుత్వం కొనల్సిందే అని పార్టీ పిలుపు మేరకు కథలాపూర్ గులాబీ దండు టీఆర్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో రైతు ధర్నా చేపట్టారు. యాసంగి వడ్లు కేంద్ర ప్రభుత్వం కొనాలంటూ నినాదాలు చేశారు. జెడ్పీటీసీ నాగం భూమయ్య మాట్లాడుతూ.... కేంద్రం ధాన్యం కొనాల్సిందే అని డిమాండ్ చేశారు. ఎంపిపి రేవతి మాట్లాడుతూ.... బీజేపీ పాలనలో ఎగ్గొట్టిన అప్పులను కేంద్రం మాఫీ చేసిన కేంద్రం దేశానికి అన్నం పెట్టే రైతన్న పండించిన వడ్లను కొనడానికి నిరాకరిస్తుందని కేంద్రంపై మండి పడ్డారు. మండల అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్ మాట్లాడుతూ.... రైతులను బీజేపీ వేధిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కిరణ్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నాంపెల్లి లింబాద్రి, మాజీ మండల అధ్యక్షుడు కల్లేడ శంకర్, సర్పంచ్ గాండ్ల వీణ స్వామి, ఎంపిటిసి దొప్పల హైమవతి జలంధర్, టీఆరెఎస్ నాయకులు మంచాల మహేష్, బాల్క సంజీవ్, పోచంపెల్లి నర్సయ్య, టీఆరెఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జనగామ పొల సమాజంలోని సిబిసి ఎల్లంల చర్చిలో ఆడపడుచుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ సంజీవ్ కుమార్ అధ్యక్షతన జరుగగా పెద్దలు పెద్దలు కె. షడ్రక్, వై. జ్యోతి బాసు, వై. దావీదు, బి.లక్ష్మయ్య ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ పాల్గొని 200 మందికి బహుమతులు అందజేశారు.

# మోడి ప్రభుత్వం దుర్మార్గపు పాలనతో ప్రజలపై పెనుభారం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి



జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): కేంద్రంలోని బిజెపి మోడి ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగిస్తూ ప్రజలపై పెనుభారమోపుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి అన్నారు. పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రం ఆర్.టి.సి. చౌరస్తాలో సిపిఐ జనగామ జిల్లా సమితి అధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్.రాజారెడ్డి స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ.... 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత చరిత్ర లో నరేంద్ర మోడి ప్రధాని అయిన తర్వాత ఇంతటి అధ్వాన్నమైన పాలన, దుర్మార్గపు పాలన, దారుణమైన పాలన ఎన్నడు చూడలేదని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, ప్రైవేటు, కార్పోరేట్ రంగాలను ప్రోత్సాహస్తున్నారని అన్నారు. ఎక్కడ చూసిన నిరసన జ్వాలలు రగులుతున్నాయని అన్నారు. అసలు దేశం ఎటుపోతుందో దయనీయమైన పరిస్థితి ఉందని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజలు మోయలేని భారం మోపుతున్నారని విమర్శించారు. ఉత్తరాది ఎన్నికల వేళ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తటస్థంగా ఉంచి ఎన్నికలు పూర్తి కాగానే తిరిగి ధరలు పెంచుతూ సామాన్య, మధ్య తరగతి బతుకులను శిధిలావస్థలోకి నెట్టి వేస్తున్నారని అన్నారు. ఒకేసారి పెంచితే ప్రజలు తిరుగుబాటు చేస్తారనే దురుద్దేశ్యంతో గత పది రోజుల నుండి పెట్రోల్, డిజిల్ ధరలు రోజుకు 80 పైసలు, 90 పైసలు చొప్పున పెంచుతున్నారని అన్నారు. బడాబాబులు అనిల్ అంబాని,అదాని, టాటా, బిర్లా లాంటి వారి బ్యాంకు రుణాలు 11 లక్షల కోట్ల రూపాయల మాఫీ చేయడంతో బ్యాంకులు దివాళా తీశాయని ధ్వజమెత్తారు. పెట్రోలియం ఉత్పత్తుల మీద రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు 65 శాతం ఆదాయం వస్తుందని, వీటిలో వాటా తగ్గించుకుంటే ధరలు తగ్గుతాయని, ప్రజలు ఏమైనా పర్వాలేదని, ఆదాయ పెరిగే మార్గాలు ప్రభుత్వాలు చూసుకోవడం సరికాదని, తక్షణమే పెరిగిన ధరలను తగ్గించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తును కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తీసుకున్న బిజెపి ప్రభుత్వం సబ్సిడీ వ్యతిరేకించడం ఒక వైపు మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పై ఉన్న చార్జీల మీద చార్జీలు పెంచి ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. పెంచిన చార్జీలు తగ్గించేంత వరకు ప్రజలు ప్రభుత్వాలకు వ్యతిరే కంగా ఆందోళన చేయాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు అదిసాయన్న, మంగళంపల్లి జనార్ధన్, సొప్పరి సోమయ్య, వై. వైకుంఠం, ఆకుల శ్రీనివాస్, పాతూరి సుగుణమ్మ, చింతకింది అరుణ, పుప్పల అయిలయ్య, మెటే శ్రీశైలం, జి. రాజు, బాణాల వెంకటేశ్వర్లు, జయా యాదగిరి, జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు సోదరా... నీ సంక్షేమం ఎవరికి అక్కెర..?

### ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా నిలిచేది మీడియా

హుస్నాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మీడియా ను నమ్ముకొని ఎంతో మంది జర్నలిస్ట్ లు వారి జీవితాలని కలానికి బానిసలుగా చేసుకొని బ్రతుకుతున్నారు. జీతం లేని నిరంతర శ్రామికుడు జర్నలిస్ట్, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు పోరాటం చేసే యోధుడు జర్నలిస్ట్. ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా నిలిచేది మీడియా. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంత మంది నాయకులు వచ్చినా జర్నలిస్టుల సంక్షేమానికి చేసిందేమీ లేదు. అయిన తన వృత్తి మానకుండా సమాజం కోసం ప్రజల కోసం పరితపిస్తూ తన కలంతో మార్పుకు శ్రీకారం చుడుతున్నాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాది%శీ%చుకొని సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టుల సంక్షేమానికి ఒరిగిందేమీ లేదు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి ఎంతో మంది నాయకులకు, ఎన్నో వినతి పత్రాలు సమర్పించిన కాళ్ళు అరిగేలా తిరిగినా వారి జీవితాలను వారి కుటుంబాలను పట్టించుకున్న నాదుడే కరువయ్యాడు. ఇంకో సంవత్సర కాలం లో ఎన్నికలు మొదలయ్యే సమయం ఆసన్నం కాబోతుంది ఈ పోరులో మీడియా కీలక పాత్ర పోషించే తరుణం ఆసన్నమైంది. ఇక జర్నలిస్టుల హక్కులు సాధించటం కోసం ప్రతి జర్నలిస్టు ఏకం కావలసిన సమయం మొదలైంది. ఇదిలా ఉంటే హుస్నాబాద్ నియోజకవర్గం లో ఏడు మండలాల్లో (హుస్నాబాద్, అక్కనపేట్, భీమదేవరపల్లి, సైదాపూర్, చిగురుమామిడి, కోహెడ, ఎలుకతుర్తి) 50 కి పైగా మంది జర్నలిస్టుల కలాన్ని నమ్ముకొని బ్రతుకుతున్నారు. వారికి ప్రభుత్వ పరంగా ఇప్పటి వరకు ఎలాంటి సంక్షేమ పథకాలుల్లో స్థానం దక్కలేదు. అలా అని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటము చేయలేదు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేసి ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రభుత్వ ఫలాలను వారికి అందేలా చేసి జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరనైనది. ఇటీవల కాలంలో హైద్రాబాద్ లో నిర్వహించిన దళిత జర్నలిస్టుల శిక్షణా తరగతుల వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా అని దళిత జర్నలిస్టులు గుసగుస లాడుతూన్నారు. సోమవారం స్థానిక హుస్నాబాద్ శాసన సభ్యులు ఒడితెల సతీష్ కుమార్ కి తన నివాసంలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ సభ్యులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం సమర్పించారు. సుమారు 50 మంది జర్నలిస్టులు ఇందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వంతో సంప్రదించి నియోజకవర్గం స్థాయిలో జర్నలిస్ట్ లందరికీ నివాస స్థలాలు లేదా ఇండ్లు ఏర్పాటు చేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇకనైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని తన నియోజకవర్గంలో ఉన్న ప్రతి జర్నలిస్ట్ కి అర్హతను బట్టి దళిత జర్నలిస్టులైతే దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని జర్నలిస్టుల కు వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## పాండుచారి లేని లోటు పూడ్చలేనిది

సికింద్రాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): బీజేపీ నాయకులు పాండుచారి లేని లోటు పూడ్చలేనిదని, ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే పాండుచారి భౌతికంగా దూరమై ఏడాది గడవడం నమ్మశక్యంగా లేదని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. ఆదివారం పద్మారావునగర్ లో జరిగిన దివంగత బీజేపీ నేత పాండుచారి సంస్మరణ సభలో పాల్గొన్న ఆయన పాండుచారికి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో సాయిరామ్ చారి, హరిచారి, సాయి రోహిత్, విజయ్, రవి, గంగాధర్, మోహన్ లతో పాటు వందలాది మంది పాండుచారి అభిమానులు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మోదీ, కేసీఆర్ ల దిష్టిబొమ్మల దహనం

కరీంనగర్ ఏప్రిల్ 04 ( ప్రజామంటలు): ధరలను పెంచుతూ బిజెపి, కరెంట్ బిల్లులు పెంచుతూ టిఆర్ఎస్, వడ్ల కొనుగోలును రాద్దాంతం చేస్తూ రైతులను ఊసురుమనిపిస్తున్న టిఆర్ఎస్, బీజేపీ పార్టీల పాలనకు చరమగీతం పాడటానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతన్నలు ఇప్పటికైనా మేల్కొవాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలకు, టిఆర్ఎస్ సర్కార్ పెంచిన కరెంటు బిల్లులకు నిరసనగా టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ప్రధాని, మోదీ, సీఎం కేసీఆర్ ల దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసమని కోటి మాగాణి కొరకు, 2 లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టిన కేసీఆర్ దగ్గర రైతుల వడ్లు కొనటానికి కనీసం 1000 కోట్లు లేకపాయేనని ఎద్దేవా చేశారు. మోదీ, కేసీఆర్ లు ఇద్దరు తోడు దొంగలన్నారు. రాష్ట్ర రైతులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని టిఆర్ఎస్ నిలదీయడానికి తెలంగాణలో బందులు నిరసనలు చేయడం కాదు, పంజాబ్ మాదిరిగా మంత్రులు ఎమ్మెల్యేలు ఢిల్లీలో దీక్షలు చేపట్టాలని అన్నారు.నిజంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తున్నట్లయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టడం కోసం, రైతుల పక్షాన టిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యే లు, మంత్రులు, ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీలో నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన చివరి వరకు పోరాడుతుందని, రైతుల పంట కొనే వరకు, బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలను అడుగడుగునా అడ్డుకొని, నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్ కుమార్, శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మడుపు మోహన్, తిరుపతి రెడ్డి, విక్టర్, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, సత్యనారాయణ రెడ్డి, దండి రవీందర్, బాలబద్రి శంకర్, కొరివి అరుణ్ కుమార్, దన్న సింగ్, శేఖర్ బాబు, మంజుల, పొరండ్ల రమేష్, రోళ్ల సతీష్, జీడి రమేష్, అజ్మత్, జీలకర్ర రమేష్, సలీమొద్దిన్, కీర్తికుమార్, నదీమ్, షహింషా, సాయికిరణ్, రామ్మూర్తి, ఆమెర్, రాంరెడ్డి, ఆస్తపురం రమేశ్, నరసయ్య పాల్గొన్నారు.

## నలుగురికి సేవ చేయడంలోనే తృప్తి

### సేవ గుణం పెంపొందించుకోవాలి: సినీ నటుడు



సికింద్రాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): నేటి సమాజంలో ప్రతి ఒక్కరు సేవ గుణం అలవర్చుకోవాలని, నలుగురు పేదలు, అనాథ లను ఆదుకున్నప్పుడు కలిగే ఆత్మ సంతృప్తి మరేదాంట్లో కలగదని ప్రముఖ సినీ నటుడు గౌతమ్ రాజు అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా పద్మారావు నగర్ తో పాటు తదితర ప్రాంతాల్లో స్కై ఫౌండేషన్ నిర్వహించిన ఉగాది పచ్చడి, బక్ష్యాలు, పుడ్డు పంపిణీ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంతో ఓపికతో గత పదేళ్లుగా రోడ్డు పక్కన అనాథలు, అభాగ్యుల సేవలో తరిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు అభినందనీయులన్నారు.



## ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ నాయకులు నోరు విప్పాలి

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా తెలంగాణలో రైతాంగం పండించిన వేసంగి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ జగిత్యాల శాసనసభ్యుల డాక్టర్ :సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ అర్బన్ రూరల్ మండల నాయకులు,రైతులతో కలిసి తహసీల్ చౌరస్తా ఆర్డీవో కార్యాలయం వద్ద టీ.ఆర్.ఎస్. పార్టీ నిరసన దీక్ష కార్యక్రమం పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని వేళలా అండగా ఉంటుందని, రైతు అనుకూల ప్రభుత్వమని, భూమికి బరువు అయ్యేంతగా రైతులు పంటలు పండిస్తున్నారు అని, ధాన్యం సేకరణలో కేంద్రం నిర్లక్ష్యం వల్లనే నేటి ఈ పరిస్థితికి కారణమని, ముఖ్యమంత్రి గారు ముందు దృష్టితో గోదాం నిర్మించారని రైస్ మిల్లులు ఏర్పాటు చేశారని, కేంద్ర వైఖరి పట్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి పురపాలికల్లో, పల్లెల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతుల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. జగిత్యాల జిల్లాలో గతంలో ఒక లక్ష ఎకరాలలో వరి సాగు చేస్తే నేడు 2 లక్షల 8వేల ఎకరాలలో వరి సాగు అవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో గతంలో 25 లక్షల ఎకరాలు సాగు అయితే నేడు ఒక కోటి 40 లక్షల ఎకరాలలో పంటలు సాగవుతున్నాయి అని దీనికి ముఖ్యమంత్రి చేస్తున్న కార్యక్రమాలు కారణం కాదా అని ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా, నియోజకవర్గంలో ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టడమే లక్ష్యం గా 50 కోట్లతో చెక్ డ్యాం ల నిర్మాణం, మిషన్ కాకతీయ లో భాగంగా 172 చెరువులలో 46 కోట్లతో పూడికతీత పనులు చేపట్టామని, కట్టలు బాగు చేసుకున్నామని,బతుకమ్మ ఘాట్ లు ఏర్పాటు చేశామని, బీర్ పూర్ మండలంలో 100 కోట్లతో రోల్ల వాగు పనులు జరుగుతున్నాయని ధర్మపురి మండలం, బీర్పుర్ సస్యశ్యామలం అవుతాయని ఇదంతా రైతుల కోసం కాదా అని ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రశ్నించారు. 24 గంటల కరెంటుతో రైతులు సుఖంగా ఇంటి దగ్గర వారి కుటుంబ సభ్యులతో నిద్రపోతున్నారని, గతంలో ఈ పరిస్తితి ఉండేదా అని రైతులను ఉద్దేశించి గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి విద్యుత్ మోటార్లు కు మీటర్లు పెడతామని భయపెడుతూ, పన్నులు వసూలు చేస్తామని అంటున్నారని, సామాన్య మధ్యతరగతి మరియు రైతుల నడ్డి విరుస్తున్నారని, కోలుకోలేని దెబ్బ తీస్తున్నారని, రైతు చట్టాలపై ఉద్యమం వల్లే కేంద్రం వెనక్కు తగ్గిందని,మళ్ళీ ఉద్యమం చేసే పరిస్తితి వచ్చిందని రైతులు ముఖ్యమంత్రి కి మద్దతుగా సిద్దంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర వైఖరి పట్ల ముందుగానే రైతులను హెచ్చరించి వరి పంట వేయొద్దని తెలియజేశారని కానీ రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్రం కొనుగోలు చేస్తుందని రైతులను వరి వేసుకోవచ్చని బీరాలు పలికారనీ, నేడు రాష్ట్రమే కొనాలని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని బిజెపి నాయకులకు అబద్ధాలు కొత్త కాదని గతంలో బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను, ప్రజలను మోసం చేశారని రైతులు గమనించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి పార్టీలోనీ నాయకులు ఒకరికి మించి ఒకరు అబద్ధాలు ఆడుతున్నారని కిషన్ రెడ్డి కూడా అబద్ధాలు చెప్పడం అలవాటు అయిందని అభివృద్ధి విషయం మాత్రం బీజేపీ నాయకులు మరిచిపోయారని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. వచ్చే రోజుల్లో రైతు ఉద్యమం చేసే అవశ్యకత ఉందని,రైతులు సిద్దంగా ఉండాలని కార్యాచరణ తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, పాలెపు రాజేంద్ర ప్రసాద్ ఎంపిపి, ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందమ్, జెడ్పిటిసి మహేష్, పిఎసిఎస్ చైర్మన్ లు మైపాల్ రెడ్డి ,సందీప్ రావు, రైతు బంధు సమితి జిల్లా మెంబర్ దామోదర్ రావు, మండల కన్వీనర్లు నక్కల రవీందర్ రెడ్డి, జుంబర్తి శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, రైతు బంధు సమితి నాయకులు, ఏఎంసీ , పాక్స్ డైరెక్టర్లు, కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంతిమ దహన సంస్కారాలు

### పాపను చైల్డ్ లైన్ అప్పగించిన స్వచ్ఛంద సంస్థలు



జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): జనగామ అమ్మ ఫౌండేషన్, కోవిడ్ 19 సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో అనాథ శవానికి అంతిమ దహన సంస్కారాలు చేసి పాపను చైల్డ్ లైన్ కు అప్పగించారు. జనగామ ఎస్.ఐ. అనిల్, ఏఎస్ ఐ మనోహర్ జనగామ పోలీస్ సిబ్బంది స్వప్న అనాథ మృతదేహన్ని ఆమెకు కన్న ఒక సంవత్సరం పాపను తండ్రి అసార్మక సితిలో వున్నందున తండ్రి అంగీకారం మహాలక్ష్మి అనే పాపను చైల్డ్ వెల్ఫర్ సంస్థలో చేర్పించడానికి పోలీస్, మున్సిపల్ సిబ్బందికి వార్డు కౌన్సిలర్ దేవరాయ నాగరాజుకు స్వచ్ఛంద సంస్థలు ధన్యవాదాలు తెలిపాయి. కోవిడ్ 19 సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గండి నాగరాజు, జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, మాట్లాడుతూ.... స్థానిక రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి కింద అనారోగ్యంతో మృతి చెందినట్లు ఒక పత్రిక మిత్రుడు తెలపడంతో అక్కడికి వెళ్ళామని, ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చి మున్సిపల్ సహాయంతో అంతిమ దహన సంస్కారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాపను చైల్డ్ వెల్ఫేర్ అప్పగించామని తెలిపారు. డిసిపిఓ రవికాంత్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఇక్బాల్ పాషా, చైల్డ్ లైన్ టీమ్ మెంబర్ రాజశేఖర్ ల సమక్షంలో పాపను అప్పగించారు. ఈ కార్యక్రమంలో యు.కె వాక్కుల పోరాట సమితి ఉదయ్ రావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ముక్క స్వామి, అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు కొయ్యడ రవి, అంబాల శివనాథ్ గౌడ్, లఖన్ సింగ్, జాంజల దయకర్ పాల్గొన్నారు.

## హద్దు అదుపు లేకుండా పెరుగుతున్న ధరలు

### నియంత్రణలో విఫలమైన మోడి సర్కారు

జనగామ ఏప్రిల్ 4 (ప్రజామంటలు): టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాలీ ఆటో లాగి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. వంగాల కల్యాణి మాట్లాడుతూ.... ఆనాడు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీన కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల పక్షనా ఉండి పోరాటం చేస్తుందని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల ఆర్థిక మందగమనం, విపరీతమైన నిరుద్యోగం, వేతనాలలో కోత, ఉద్యోగ నష్టాలు, అధిక ధరల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ప్రజా వ్యతిరేక అంశాలపై కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఐదు రాష్ట్రాల లో ఎన్నికలు అయిపోగానే ధరలు బాగా పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జిల్లా నాయకులు బడికె కృష్ణ స్వామి, కట్ట కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ జక్కుల అనిత, మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పద్మ మంజుల, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్, కిసాన్ సెల్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, పట్టూరి శ్రీనివాస్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బండారి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, కొండ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సౌద మహేష్, పిట్టల రాజు, చింతకింది నరేష్, పులిగిల్లా శివ, బెజడి హారిష్, కసాని విజయ్, సందీప్ పాల్గొన్నారు.



## కేంద్ర వరి ధాన్యం కొనుగోలు చెయ్యాలని నిరసన దీక్ష

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 04 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ జాజాల భీమేశ్వరి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులను ఒకలా పంజాబ్ రైతులను ఒకలా చూస్తోందని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంఠం భారతి, ఎంపీటీసీ ఫారం మండల అధ్యక్షుడు పొన్నుకంటి చిన్న వెంకటి, మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయాలని డిమాండ్



మెట్ పల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా తెలంగాణలో రైతాంగం పండించిన వేసంగి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో మెట్ పల్లి శాస్త్రి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ, తెరాస నాయకులు కార్యకర్తలు రైతులతో టీ.ఆర్.ఎస్ పార్టీ నిరసన దీక్ష (ధర్నా) కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వడ్లు కొనే దాకా కేంద్రంతో పోరాటం చేయడం తప్పదని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 11వ తేదీ వరకు రోజు వారీగా ఉద్యమాల రూపంలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు ఎంపీపీ మారు సాయి రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు చల్లపల్లి ఆనంద్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ ఓజల బుజ్జి రెడ్డి, బంగారు కళ్ళ కిషోర్, పురుషోత్తం, కో ఆప్షన్ మార్గం గంగాధర్, పి. రాజేష్, బోజలా శ్రీనివాస్, మండలాల మెట్ పల్లి పట్టణ రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది న ఆర్యసమాజ్ వెబ్సైట్ లాంచింగ్



సికింద్రాబాద్, ఏప్రిల్ 04 ( ప్రజామంటలు): శుభకృత్ ఉగాది పర్వదినం సందర్భంగా మేడిబావి ఆర్యసమాజ్ వెబ్ సైట్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ వేదపండితులు డా.కోడూరి సుబ్బారావు ఆర్య సమాజ్ వెబ్సైట్ ను లాంచింగ్ చేసి, ఆర్యసమాజ్ నిర్వాహకులకు ఆశీర్వచనం చెప్పారు. ఇక నుంచి %ఞఞఞ.ఖతీఘియిఘియివవసఅఘిజఅ.శీతీస్త్ర% వెబ్ సైట్ లో మేడిబావి ఆర్య సమాజ్ కార్యక్రమాలు, సమాచారం తెలుసుకోవచ్చని ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆర్య సమాజ్ కార్యాలయంలో ఉగాది పచ్చడి వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్, సెక్రటరీ టి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ భాను ప్రకాశ్, ట్రెజరర్ యశ్వంత్, జీకే శ్రీ కిరణ్, సమాజ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మలు దహనం
## మండల కాంగ్రెస్ నాయకులు



కథలాపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వాన్ని రాళ్లతో కొట్టాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వడ్లు కొనుగోలు విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని పిసిసి పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న పెట్రోల్, డీజిల్,సిలిండర్ ధరలను అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదల రక్తాన్ని కరెంట్ బిల్లుల రూపంలో పీల్చుతున్న కరెంట్ బిల్లులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రాళ్లతో కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో తోట్ల అంజయ్య, గంగాధర్, పులి హరిప్రసాద్, వెగ్యరపు శ్రీహరి, లోక నర్సారెడ్డి, కట్ట శంకర్, మార్కం రాజేశం వంశీ కాశవత్రి, సంతోష్ ఆకుల, గాజా ప్రభాకర్, చిలివేరి రవి, బలే సుధాకర్, మట్టగజపు నర్సయ్య, అంబటి రాధాకృష్ణ, రాజేష్ నాయక్, కుంట రెడ్డి, చెదలు గంగన్న, మారంపెల్లి రాములు, మొయినోద్దీన్, పబ్బ శ్రీనివాస్, మ్యాదరవేని రాజు, లోకిని గంగాధర్, రమేష్ నాయక్, నవాబ్, నక్క నర్సయ్య, ముదం సురేష్, గుండరపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



**కోరుట్ల మండలం కోనరావు పేట రోడ్ లో జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనీల్, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప వెంకట్రావు, సిఐ రాజశేఖర్ రాజు, విద్యుత్ ఏఈ అమరేందర్, పంచాయతీ రాజ్ డిఈ గోపాల్, ఏఈ రాజు, ఆదిత్య తదితరులు**

# ఘనంగా వసంత నవరాత్రి వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల 9440595494**



సనాతన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవ వేడుకలను స్మార్త, వైష్ణవ సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉగాదితో ప్రారంభించి శ్రీరామ నవమి వరకు క్షేత్రంలో వివిధ ఆలయాలలో నిర్వహించే నవరాత్రి వేడుకలలో పవిత్ర గోదావరి నదిలో మంగళ అభ్యంగన స్నానాలు ఆచరించిన భక్తులు దైవ దర్శనాలు చేసుకుంటున్నారు. వాసంత నవరాత్ర పూజలు చేస్తే అపమృత్యు భయమండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడులు ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నార సింహ పూజలకు ఉందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఉగ్ర, యోగ నార సింహ స్వాములుగల ధర్మపురి క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు సాంప్ర దాయ పద్ధతిలో నిర్వహిస్తున్న క్రమంలో అనుదినం ఉదయం 5గంటలకు మంగళవాద్యాలతో, వేదమంత్రా లతో, ఆలయాల అర్చకులు గోదావరి నదికి వెళ్ళి, అర్చించి, పుణ్యాహ వాచ నాది సాంప్రదాయ కార్యక్రమాలనుజరిపి, స్థానిక దైవాల అభిషేకార్థం పవిత్ర జలాలను కొని తెచ్చి ఆలయా లను, ఉత్సవ మూర్తులను సంప్రోక్షణ గావించడం సాంప్ర దాయం. దేవస్థానం లోని ప్రధానాల యాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ స్వాములకు ఈసందర్భంగా దేవస్థానం ఈఓ శ్రీనివాస్, కమిటీ అధ్యక్షుడు రామయ్య, సభ్యుల పర్యవేక్షణలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ నేతృత్వంలో, వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలో విశేషారాధన, పంచోపనిషత్ యుక్త అభిషేకాదులను ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**రామ నవరాత్రి ఉత్సవాలు:**

సనాతన సాంప్రదాయాల సిరియైన గోదావరీ తీరస్థ ధర్మపురి క్షేత్రంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుభ కృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది ఆదిగా శ్రీరామనవమి వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న రామ నవరాత్రి ఉత్సవ వేడుక లను ప్రధానంగా పరమ పావనియైన గోదావరినదీ తీరాన వెలసిన రామాల యంలో రామ నవరాత్రి ఉత్సవాలను సాంప్రదాయ రీతిలో ఏటా ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ఆలయ నిర్వ హణ కమిటీ ఆధ్వర్యంలో ఇందుకొ రకు విస్తృత ఏర్పాట్లను గావించారు. ధనుర్మాసోత్సవాలు, రామనవమి ఉత్స వాలను ఏటా ఘనంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిం చడం ఆలయ అన వాయితి. శ్రీరామనవరాత్రి ఉత్సవాల పవిత్ర దినాల సందర్భంగా, తొమ్మిది రోజులు ఉదయాత్పూర్వం నుండే అభి షేక, నిత్యపూజ, ప్రత్యేక పూజలను వేదోక్త సాంప్రదాయ రీతిలో నిర్వహిం చేందుకు ఆలయ వంశపారంపర్య అర్చకులు తాడూరి బాలకృష్ణ శర్మ, బలరామశర్మ, ఆశృత్, బాలకృష్ణ, వామనశర్మలు ఏర్పాట్లు గావించారు. మధు శంకరశర్మ, కొరిడే విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక నవరాత్రి ఉత్సవ ప్రారంభ పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



**గిరిజనులకు విద్య ఉద్యోగ అవకాశాల్లో**

## 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కరీంనగర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే విద్య ఉద్యోగ నియామకాల్లో దామాషా పద్ధతిన గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా గిరిజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబా సాహెబ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే నియామకాల్లో గిరిజనులకు అన్యాయం జరగకుండా 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేర్చి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి లక్పతి, ప్రకాష్ నాయక్, సంతోష్ నాయక్, నవీన్ నాయక్ పాల్గొన్నారు.



**తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాలేరు నరేష్ ప్రదాన కార్యదర్శి కందారీ వెంకటేశం. (కొండాల్) హైదారాబాద్ లో జరిగిన నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారం అనంతరం, ఆరె శంకర్ ను తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ గా నియమిస్తున్నట్లు ప్రకటించి, శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ బొమ్మెల శంకర్, ముష్కరీ తుక్కరా%శీ% , కాలేరు చిన్నబాబులు హర్షం వ్యక్తం చేశారు.**



## ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం

జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమంలో 76 విజ్ఞప్తులను స్వీకరించారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు కు చెందిన జలంధర్ దరఖాస్తు అందిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ సభలు సక్రమంగా నిర్వహించక పోవడం, ఏకపక్ష తీర్మానాలు జరుగుతున్నాయని చర్యలు తీసుకోవాలని కోరారు. నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన దివ్యాంగురాలు పొట్టబత్తిని వసుంధర తన దరఖాస్తును అందిస్తూ బీడీలు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నానని తనకు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జఫర్గడ్ మండలం హిమ్మత్ నగర్ కు చెందిన తాటికాయల కరుణ పక్షవాతంతో 12 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసుకున్నారు. బచ్చన్నపేట మండలం కొడవటూరు కు చెందిన ఎనిమిది మంది శ్రీ సిద్దేశ్వర సర్ఫ్ యూనిట్ క్రింద 2018 సంవత్సరంలో రేషన్ డీలర్స్ కు, విఓఏ లకు వాషింగ్ పౌడర్ సరఫరా చేసామని 265000/- నగదు రావాల్సి ఉందని ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ డే లో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ జన్మదినం అల్పాహార పంపిణీ



జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మాల మహాసభ జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ 50 పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలో స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు ఒక పూట అల్పాహారం కార్యక్రమం నిర్వహించి జన్మదిన జరుపుకున్నారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజు, మాల మహానాడు జనగామ జిల్లా గుజ్జుక రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, గద్ద సాయి కుమార్, జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు గునిగంటి నరేష్, గునిగంటి శేఖర్, తుంగ కౌశిక్, కొయ్యడ రవి, పోకూరి సతీష్. గుజ్జుక ప్రవీణ్, లఖన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం వరిధాన్యం కొనుగోలు చేయాలని
# టిఆర్ఎస్ నాయకుల నిరసన



గొల్లపల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో టీ.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి వర్యులు కెటిర్ పిలుపుతో సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వరి ధాన్యంను కేంద్రం ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిరసన దీక్ష ను చేసిన టిఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోస్కుల జలందర్ ఎంపీపీ నక్క శంకరయ్య టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్ మార్కెట్ చైర్మన్ ముస్కు లింగారెడ్డి వైస్ ఎంపీపీ ఆవుల సత్యం చందోలి సింగిల్ చైర్మన్ గందే వెంకట మాధవ్ రావ్, గొల్లపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ రైతు సమన్వయ అధ్యక్షుడు ముస్కు కిష్టారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పడాల జలందర్ గొల్లపల్లి ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, మండల కో ఆప్షన్ అలీ టిఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు సామల వీరస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కిషన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మ్యాదరి రమేష్, సర్పంచ్ లు గంగారెడ్డి ఎరవేని రమేష్, రవి మరియు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రంజాన్ నెల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు



సికింద్రాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నెల రోజులు ఉపవాస దీక్షలతో పాటు ప్రతి రోజు మసీదుల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మసీదు ప్రాంతాల్లో ఈసందర్భంగా ప్రత్యేక స్ట్రీట్ లైట్స్ తో పాటు పలు ఏర్పాట్లు చేస్తున్నట్లు బన్సీలాల్ పేట తెరాస మైనార్టీ విభాగం ప్రెసిడెంట్ షేక్ జావిద్ తెలిపారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి ల సహకారంతో మసీదుల వద్ద పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, కార్పొరేటర్ కుర్మ హేమలత, జీ హెచ్ ఎమ్ సీ అధికారులకు మైనార్టీ విభాగం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి జాతర

**ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు**
**అందజేసిన గౌడ సంఘ నాయకులు**



జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): జగిత్యాల మోతె తాళ్ళ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర 05-04-2022 మంగళవారంరోజున బోనాల పండుగ కు జిల్లా కలెక్టర్ జి. రవి ని, జిల్లా ఎస్పీ సింధు శర్మ ను మరియు అడిషనల్ ఎస్పీ రూపేష్ ని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి జాతర కు ఆహ్వానించి అమ్మవారి దర్శనానికై 06-04-2022 న రావాల్సిందిగా కోరిన జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొత్త కొత్తకొండ గంగాధర్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, సభ్యులు భూసారపు శ్రీనివాస్ గౌడ్, గుడాల రాజేష్ గౌడ్, గొల్లపల్లి తిరుపతి గౌడ్, గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్,గడ్డం రమేష్ గౌడ్, చెక్కిళ్ళ వేణు గౌడ్, కోలా కిషన్ గౌడ్, బుర్ర ఆనందం గౌడ్, కాసారపు శాంతి గౌడ్, కొత్తకొండ ధీరజ్ గౌడ్, గొల్లపల్లి సాయి, చెక్కిళ్ళ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు దినోత్సవం



హుజురాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): హుజరాబాద్ లోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సోమవారం ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నామని పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మరియు విశిష్ట అతిథులుగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరం సంజీవరెడ్డి, హుజురాబాద్ మండల అధ్యక్షుడు బొద్దుల రాజ్ కుమార్ అలాగే పాఠశాల ఫౌండర్ ఏనుగు మహిపాల్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావడం లో పాఠశాల టీచర్లు యొక్క సూచనలు తీసుకుంటూ బాగా చదవాలని పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని తెలిపారు. అనంతరం కోరెం సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే వ్యవస్థ మన విద్యా వ్యవస్థ అని అందరూ విద్యార్థులు పాఠశాల కు మరియు టీచర్ల కు గౌరవ మర్యాదలు ఇస్తూ బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను మరియు చదువు చెప్పిన గురువులను ఎప్పుడు మరిచిపోరాదు అని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. తదనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాధికారి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్ కొండబత్తిని శ్రీనివాస్, పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దాన గుణం ఉన్నవారు
# సమాజంలో రాణిస్తారు

**లయన్స్ జిల్లా గవర్నర్ రాజిరెడ్డి**

జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): సమాజంలో ప్రతిఒక్కరు దాన గణం కలిగి ఉండాలని లయన్స్ జిల్లా గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి అన్నారు. జనగామ జిల్లా భ్రమరాంబ కన్వెన్షన్ హాల్లో చాణక్య రీజియన్ చైర్మన్ లయన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన లయన్స్ చాణక్య రీజియన్ మీట్ లో జిల్లా గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ రీజియన్ లో గల జనగామ ఆబాద్, రఘునాథపల్లి, దేవరు ప్పుల, పాలకుర్తి, ముత్వారం, మొండ్రాయి తిరుమలగిరి, జనగామ సూర్య, జనగామ మిలీనియం, సెంటీనియల్ క్లబ్ లు ఈ ప్రాంతంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ అభినందిస్తూ తోటి వారిని ఆదులోవాలనే గణం ఉన్న వారే సమాజం లో రాణిస్తారని రాజిరెడ్డి అన్నారు.

**సేవలోనే సంతృప్తి:**

ప్రొఫెసర్ సరిత సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడంలో లభించే సంతృప్తి వెలకట్టలేమని అలాంటి సంతృప్తిని పొందుతున్న లయన్స్ ధన్యులని ప్రొఫెసర్ పి. సరిత అన్నారు. ఈ ప్రాంతీయ సమావేశమును తన అక్కయ్య పొన్నం మంజులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉప జిల్లా గవర్నర్లు కన్న పరశురాములు నడిపల్లి వెంకటేశ్వర్ రావు మాట్లడుతూ.... చక్కటి బ్యానర్ ప్రజంటేషన్ చేసిన రీజియన్ క్లబ్ ల సారథులను అభినందించారు. ఈ కార్యక్రమములో ఈ సంవత్సరం క్లబ్ లు చేసిన సేవ కార్యక్రామాలకు గాను అధ్య క్షులు పెద్ది వెంకతనారాయన గౌడ్ అవార్డులు అందచేయడము తోపాటు చక్కటి సావనీర్ ను గౌరవ అతిదులచే విడుదల చేసారు. ఈ కార్యక్రమములో 2022-23 సంవత్సర కాలం లో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ గా పని చేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు ఘనపూర్ కు చెందిన పి. హరికిషన్ రెడ్డి, వరంగల్ క్లబ్ కు చెందిన కుందూరు వెంకట్ రెడ్డి లు ప్రసంగించారు. ఇంకా ఈ సమావేశంలో, రీజన్ అడ్వైసర్ పిడిజి డా. డి. లవకుమార్ రెడ్డి, మల్టిపుల్ మాజీ కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస రావు, పూర్వ జిల్లా గవర్నర్లు మల్టిపుల్ క్వెస్ట్



చైర్మన్ పోకల చందర్, కేసి జాన్ బన్నీ, డా సుధాకర్ రెడ్డి క్యాబినెట్ సభ్యులు కొమురవెల్లి లింగ మూర్తి, కృష్ణా రెడ్డి ప్రొగ్రామ్ కమిటీ కోఆర్డినేటర్ చిర్ర ఉపేందర్ రెడ్డి, కుర్రెముల యాదగిరి, నరిస్రెడ్డి, డా. బుచ్చిరెడ్డి , కటంగూరు రాంగోపాల్ రెడ్డి, డా అజిత్ కుమార్, మహేష్ కుమార్ చంద్రగిరి ప్రసాద్, వెంకట రమణా రెడ్డి, శంకర్, కే. రాజమౌళి, జోన్ చైర్మన్లు గంద్ర శ్రీకాంత్,రాపక విజయ్ కుమార్, డా. జె బాలాజి పాల్గోనగా, మాస్టర్స్ అఫ్ సెర్మోనీగా సీనియర్ లైన్ వేణుమాదవ్ రావు, పెద్ద నవీన్ కుమారు వ్యవహరించారు. హెూస్ట్ క్లబ్ సారధులు ఫజ్జురి లక్ష్మీ నరసయ్య, కారంపూడి సత్యనార్యణ, కన్న శ్రీనివాస్ రామిని శ్రీనివాసులు, గౌస్ మోహినుద్దీన్, బుద్ధ రమేష్, బచ్చు రమేష్, కే. రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి టెంపుల్ లో ఉగాది వేడుకలు



సికింద్రాబాద్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): సనత్ నగర్ సెగ్మెంట్ లోని బన్సీలాల్ పేట భోలక్ పూర్ శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో శుభకృత్ నామ నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచే వందలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి, శ్రీస్వామివారిని దర్శించుకొని రాబోవు ఏడాది అంతా శుభం జరగాలని వేడుకున్నారు. సాయంత్రం ఆలయ ఆవరణలో వేదపండితులు శివస్వామి, రాజ స్వాములు కొత్త ఏడాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు నిమ్మ నాగలక్ష్మీ, అడ్వకేట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ అరికట్టడంలో కెసిఆర్ సర్కార్ విఫలం

### బీజేవైఎం శ్రేణుల ఆందోళన

కరీంనగర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ అరికట్టడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని, యువతను డ్రగ్స్ బానిసలుగా మార్చడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మర్రి సతీష్ కుమార్ మండిపడ్డారు. డ్రగ్స్ నియంత్రణలో టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బీజేవైఎం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లో ఆందోళన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మర్రి సతీష్ మాట్లాడుతూనిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న క్లబ్ లు, పబ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పబ్ సంస్కృతితో యువత పెడదారి పడుతుందని, డ్రగ్స్ కు పబ్ లు అడ్డాగా మారుతున్నాయని ఆయన ఆరోపించారు. పాశ్చాత్య ధోరణితో యువత డ్రగ్స్ కు ఆకర్షితులవుతున్నారని,డ్రగ్స్ అరికట్టాల్సిన ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరించడంతో డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా మారిందన్నారు. డ్రగ్స్ వాడకం తో యువత అనేక ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారని, డ్రగ్స్ వాడకంతో యువత భవిష్యత్తు కూడా ప్రమాదకరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొద్దు నిద్రలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిద్రలేచి డ్రగ్స్ నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని, లేకుంటే బీజేవైఎం ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు దురిశెట్టి సంపత్, రాష్ట్ర అధికార ప్రతినిధి బండారి గాయత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యువ క్రాంతి, మునుగంటి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈసారి జశ్వంత్, సంపత్, కార్యదర్శి దేవరకొండ అజయ్, నార్త్ జోన్ అధ్యక్షులు అనిల్, సౌత్జోన్ అధ్యక్షులు అక్షయ్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు మహేష్, మరియు యువ మోర్చా ముఖ్య కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టీ హాస్టల్ ల్లో మౌలిక వసతులు కల్పించాలి



జగిత్యాల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అలకొండ వినయ్, జగిత్యాల జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పాదం మహేందర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్నటువంటి ఎస్సి ఎస్టి మైనారిటీ బిసి గురుకుల పాఠశాలలో అనేక మైనటువంటి సమస్యలు ఉన్నాయి పక్కా భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.అలాగే వర్షాకాలంలో వర్షం పడ్డప్పుడు పై పెచ్చులు కూలిపోయి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు అందించడం చాలా బాధాకరం అలాగే విద్యార్థులకు సంబంధించి నటువంటి మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ జిల్లాలో ఉన్నటువంటి అనేక హాస్టల్స్ ఇప్పటికీ పక్కా భవనాలు లేవు అలాగే పెరిగిన ఎంఆర్ పి ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇవ్వాలి అలగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నుంచి వారి యొక్క మానసిక పరివర్తన కోసం ప్రతి హాస్టల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి. పక్క భవనాలు నిర్మించాలి. అలాగే ఒక వేసవి కాలంలో ప్రతి హాస్టళ్లలో మధ్యాహ్నం చల్లని నీరు అందించాలి. ప్రతి హాస్టళ్లలో వార్డెన్ లను నియమించాలి. అలాగే మహిళా హాస్టళ్లలో మహిళా వాచ్మెన్ లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ నందు, అక్షయ్, ఎస్.ఎఫ్.డి. టౌన్ కన్వీనర్ శివమణి, రాజకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పుప్పాల లింబాద్రి బాధ్యతలు



మెట్ పల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పుప్పాల లింబాద్రి. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించిన న్యాయవాదులు ఈ సందర్భంగా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ... న్యాయవాదుల అందరి సహకారంతో న్యాయవాదుల సంక్షేమానికి పాటు పడతానని మరియు కోర్టు నూతన బిల్డింగ్ కొరకు కృషి చేస్తానని శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారి సహకారంతో సబ్ కోర్టు ఏర్పాటు కొరకు కృషి చేస్తానని ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో న్యాయవాదుల సంక్షేమానికి పాటుపడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వేల్మూళ రాంబాబు ప్రధాన కార్యదర్శి తేడ్డు ఆనంద్ జాయింట్ సెక్రెటరీ సాయి కృష్ణ కల్చరల్ లైబ్రరీ సెక్రటరీలు రాజేందర్ కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి ప్రవీణ్ నరసయ్య సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య ఆనంద్ గౌడ్ రాజ్ మహమ్మద్ జిల్లా వెంకటేశ్వర్లు నరేందర్ రెడ్డి ప్రవీణ్ రావు శ్రీనివాస్ వినయ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

జగిత్యాల ఏప్రిల్ 04 (ప్ర జా మం ట లు): జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .



**అంశాలు:** : జగిత్యాల మరియు రాయికల్ మున్సిపల్ లో మిషన్ భగీరథ పైప్ లైన్ త్వరిత గతిన పూర్తి చేయాలని, వేసవిలో నీటి సమస్య లేకుండా భగీరథ నీటి సరఫరా చేయాలని, పురపాలికల్లో పార్కులు, అమరవీరుల స్థూపం నిర్మాణ పనుల పై ఆరాతీశారు. అదేవిధంగా బీట్ బజార్ లో ఏర్పాటుకానున్న వెజిటబుల్ సమీకృత మార్కెట్ ప్లాన్ మరియు నిర్మాణం పై విశ్లేషణ చేసి సైట్ క్లియరెన్స్ విషయం పై చర్చించారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ కి నీటి సరఫరా మరియు రాయికల్,జగిత్యాల పురపాలికల్లో ఎవరైతే కాంట్రాక్టర్ లు అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం గా ఉండి పనులు పూర్తి చేయని వారి టెండర్ రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు.

# "పురోహిత సామ్రాట్" ఉగాది గౌరవ పురస్కార అవార్డు

### అందుకున్న ప్రముఖ విశ్వబ్రాహ్మణ వేదపండితులు బ్రహ్మశ్రీ డా. కాసోజు రాజేశ్వరాచార్యులు

జనగామ ఏప్రిల్ 4 (ప్రజామంటలు): గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శాంతికృష్ణ సేవాసమితి అధ్వర్యంలో నిర్వహించిన 37వ వార్షిక ఉగాది పురస్కార మహోత్సవాలలో బాగంగా జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ పురోహిత అర్చకులు, పురోహితరత్న, జ్యోతిష్య శిరోమణి, బ్రహ్మశ్రీ డా. కాసాజు రాజేశ్వరాచార్యులు కి "తెలంగాణ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, తెలంగాణ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా" "పురోహిత సామ్రాట్" గౌర వపురస్కారం లభించింది. ఈ కార్య క్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞశర్మ , డా. ' పొలోజు బాస్కరాచర్యులు, డా."శాంతి కృష్ణాచార్యులు ఆద్వర్యంలో జరిగిన ఈ సందర్భముగా ప్రొఫెసర్ డా. "శాంతికృష్ణ ఆచార్యులు" మాట్లాడుతు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వేదం నేర్చుకోవడమే కాకుండా రాజేశ్వరా చార్యులు నేర్చుకున్న వేదాన్ని పలువురు వేదవిద్యాభిలాషులకు వెదవిద్యను అందిస్తూ నిత్య నిరంతర విద్యార్థిగా విద్యను ఇంకా సమకూర్చుకుంటున్నారని, వాస్తు జ్యోతిష్యములలో ప్రావీణ్యం పొంది జనగామ అయ్యప్పస్వామి దేవాలయంలో చిటకోడూరు పంచకోసు రామలింగేశ్వరస్వామి దేవాలయాలలో ప్రధానార్చకులుగా అర్చకత్వం నిర్వహిస్తూ జనగామ జిల్లాలో" అనేక వైదిక కార్యక్రమాలు చేస్తున్నారని, వివాహాది సమస్త శుభకార్యక్రమాలు



నిర్వహిస్తూ కరోనా సమయంలో అన్నదానాలు నిర్వహించి అనేకరకాలుగా సామాజిక సేవలు నిర్వహించి అందరి మన్ననలు పొందిన కాసోజు రాజేశ్వరాచార్యులు ని సత్కరించటం సంతోషంగా ఉందని తెలిపారు.

## నేర్పు ఓర్పు తోనే రాణించగలం



జనగామ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): విధినిర్వహణలో ఎంతటి పనినైనా అవలీలగా సాధించేందుకు నేర్పు ఓర్పు ఎంతో ప్రాధాన్యం అని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. సోమవారం విజయ ఫంక్షన్ హాల్ లో జిల్లా నుండి పదోన్నతి పై వెళుతున్న ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిడెంట్ మహిపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని రాధిక లను తోటి అధికారులు ఘనంగా పూలదండలతో శాలువాలు కప్పి మెమొంటో లు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ.... ఉద్యోగాలలో పని ఒత్తిడి సహజమని ఎంతటి పనినైనా అవలీలగా చేపట్టేందుకు నేర్పు ఓర్పు అవసరమన్నారు. ఇరువురు జిల్లా అధికారులు సమర్థవంతంగా విధినిర్వహణలో తోటి వారిని కలుపుకొని పోయి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా గతంలో కలిసి పనిచేసిన పలు సంఘటనలు గుర్తుకు తెచ్చుకొని అధికారులను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా కొనసాగాలని కోరారు. ఈ వీడ్కోలు సభలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఆర్డిఓ మధుమోహన్, డిఆర్డిఎ పిడి రామ్ రెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డిపిఓ రంగాచారి ఉద్యాన శాఖ అధికారిని లత పౌరసరఫరాల అధికారిని రోజా రాణి, మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి, ఉపాధి కల్పనాధికారి ఉమారాణి, ఎస్ సీ వెల్ఫేర్ కొర్నేలిఎస్, బీసీ వెల్ఫేర్ రవీందర్ పశుసంవర్ధక శాఖ నరసయ్య పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్

కామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి సమీకృత జిల్లా కార్యా ల యా ల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కారం చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకట మాధవరావు, కలెక్టరేట్ ఏవో రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## రామలింగేశ్వర సిద్దాంతి లింగయిక్యం



నిర్మల్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): జ్యోతిష్య శాస్త్ర నిపుణులు, ప్రపంచ ప్రఖ్యాతి గడించిన ప్రముఖ జ్యోతిష్య వేత్త పూజ్యులు శ్రీ రామ లింగేశ్వర సిద్ధాంతి అస్తమయం చాలా విచారకరం. దాదాపు గా 30 సం. పైగా జ్యోతిష్యశాస్త్రం లో అందే వేసిన చేయి. రాశి ఫలాలు, శుభ తిథి పంచాంగంతో ప్రారంభించి, ఖండాంతర జ్యోతిష్యాన్ని, అంతర్జాతీయ సమాజానికి అందించిన గొప్ప మేధావి. వీరు శ్రీ కాళహస్తి దేవస్థాన ఆస్థాన జ్యోతిష్య పండితులు కూడా జ్యోతిష్య శాస్త్ర విజ్ఞాన విశారద బిరుదాంకితులు. ముహూర్త శాస్త్రం, యజ్ఞపాల, హొమపాల,ప్రతిష్ట కల్పవంటి ఆర్టికల్స్ ఎన్నో ప్రచురింపబడ్డాయి, అంగారకుడు, రాహు కేతవుల సమస్త ప్రభావాలు వీరి రచనలు. వీరు మొట్టమొదటి "శతభితి" క్యాలెండర్ ఆవిష్కర్త, ఇంతటి మేధావిని కోల్పోవడం తీరని లోటు. వారు జ్యోతిష్య వేత్తగా సమాజానికి అందించిన సేవలు చిరస్మణీయం. వారి పాద పద్మాలకు నమస్కరిస్తూ, వారికి పరమేశ్వరుడు పుణ్య లోక ప్రాప్తి కలగజేయాలని ప్రార్థిస్తూ.... నిర్మల్, సుధాకర శర్మ చలి వెంద్రి.

## పల్లగుట్ట, కిష్టాజీగూడం కు బస్సు సర్వీసు

చిల్పూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మండలం లోని గత కొన్ని సంవత్సరముల నుండి పల్లగుట్ట, కిష్టాజీగూడం కు బస్సు సర్వీసు లేక ఎన్నో ఇబ్బందులతో పాఠశాలకు వెళు తున్న పిల్లలకు బాధ చూసి మాలోతు రమేష్ నాయక్ జనగామ జిల్లా దిశా కమిటీ మెంబెర్ వినతి కి స్పందించిన హన్మకొండ డిపో ఆర్టీసీ ఆర్ఎం, డియం, స్టేషను ఘనపూర్ బస్టాండ్ కంట్రోలర్ స్కూల్ పిల్లల కోసం (ఘనపూర్ నుండి పల్లగుట్ట, కిష్టాజీగూడం, పతేపూర్) వరకు సోమవారం నుండి బస్సు పంపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. వేముల వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు పల్లగుట్ట స్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ నర్సింగరావు, రమణ టీచర్, మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ స్టేషన్ లో లంచం తీసుకుంటూ ఏసీబీ పట్టుబడిన ఎస్సై

నర్మెట ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో లంచం తీసుకుంటూ ఎస్సై ఏసీబీ అధికారులకు పట్టుబడినాడు. భూ వివాదం కేసులో గుర్రాల రామకృష్ణ, యాదాద్రి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెంకు చెందిన వ్యక్తి దగ్గర నుండి నర్మెట్ట మండలం లోని భూమి విషయంలో ఎస్ఐ రవికుమార్ రూ. 25 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు రామక్రిష్ణ ఏసీబీని వారికి తెలుపగా ఏసీబీ అధికారులు సోమవారం ఎస్సై రవికుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## మెట్ పల్లి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షునిగా గాజంగి సుదర్శన్



మెట్ పల్లి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మెట్ పల్లి పట్టణంలోని ఆదివారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఎన్నికలో అధ్యక్షునిగా గాజంగి సుదర్శన్, కార్యదర్శిగా బండారి విజయ్, కోశాధికారి గా చెలివేరి శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు బెజ్జరపు శ్రీనివాస్, పిప్పరి బాలకిషన్, బింగి మనోహర్, నూనె క్రాంతి కిరణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ ఎన్నికలలో మొత్తం 126 ఓట్లకు 126 పోలినట్లు అధ్యక్షుడిగా గాజంగి సుదర్శన్ కు 75 ఓట్లు భీరవెల్లి సునీత రావు కు 49 ఓట్లు కార్యదర్శిగా బండారి విజయ్ కి 84 ఓట్లు ,సూతరి లింగారెడ్డి కి 39 ఓట్లు కోశాధికారిగా చిలివేరి శ్రీనివాస్. కు 87 ఓట్లు మంతెని నరేష్ కు 36 ఓట్లు వచ్చాయి అందులో అధ్యక్షునికి 2 ఓట్లు చెల్లనివి సెక్రెటరీ, కోశాధికారి కి 3 చెల్లెనివి వచ్చినయ్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి కళాకారులకు ప్రశంసా పత్రాలు



చిగురుమామిడి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): హుస్నాబాద్ లోని సంఘమిత్ర బీఈడీ కాలేజీ లో భాషా సాంస్కృతిక శాఖ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి కళోత్సవాలలో చిగురుమామిడి మండల కళాకారులు పాల్గొని ముఖ్య అతిథులు ద్వారా సంస్థ అధ్యక్షుడు వలస సుభాష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ కళాకారులు చందబోయిన పరశురాములు, నిలిగొండ కిషన్ , పెనుకుల తిరుపతి, కుతాడి కొమురయ్య, అధారి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన

ధర్మపురి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): వరి ధాన్యం కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా తెరాస కార్యనిర్వాహక అధ్యక్షులు కే. తారక రామారావు పిలుపు మేరకు, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలపై సోమవారం ధర్మపురి క్షేత్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెరాస నేతలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ%ౄ%. పంజాబ్ లో పండిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తున్న కేంద్రం, తెలంగాణలో పండిన ధాన్యాన్ని ఎందుకు కొనరని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పంజాబ్ రాష్ట్రంలో రెండు పంటల ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని, తెలంగాణ విషయంలో సవతి తల్లి ప్రేమను ఒలక బోస్తోందని విమర్శించారు. తెలంగాణలో రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయరని నిలదీశారు. రాష్ట్ర రైతాంగం పట్ల కేంద్రం వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో పండిన ప్రతి గింజను కేంద్రం కొనుగోలు చేసే వరకు రైతుల పక్షాన టీఆర్ఎస్ పోరాటం చేస్తుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్మన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపిపి చిట్టిబాబు, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మండల రైతు సమితి అధ్యక్షులు సొల్ల భీమన్న, మండల తెరాస అధ్యక్షుడు శేఖర్, పట్టణ తెరాస అధ్యక్షుడు రాజేశ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, కోఆప్షన్ సభ్యులు, దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యూత్, విద్యార్థి నాయకులు, సీనియర్ నాయకులు రైతులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.

## తల్లీపిల్లల సంరక్షణ కై కృషి

ధర్మపురి ఏప్రిల్ 04 (ప్రజామంటలు): తల్లి పిల్లల సంపూర్ణ ఆరోగ్యం, అవగాహన కోసం. ప్రభుత్వము పోషణ పక్వడ్ పథకం అమలులో తెచ్చి అమలు చేస్తున్నది అని ధర్మపురి మున్సిపల్ చెర్మెన్ సంగీ సత్యమ్మ అన్నారు. సోమవారం ధర్మపురి లోని న్యూ



హరిజనవాడ అంగన్ వాడి కేంద్రంలో జరిగిన సోషల్ పక్వాడ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామయ్య, పాల్గొని అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ బహుకరించారు. కౌన్సిలర్లు తరాల కార్తీక్ ,సుధాకర్ ధర్మపురి ఐసిడిఎస్ అధికారిని సంపద కుమారి, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పిల్లలు తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## తరిగొప్పుల మండలంలో నిరసన దీక్ష

తరిగొప్పుల ఏప్రిల్ 04 (ప్రజామంటలు): మండలంలోని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి జగన్ మోహన్ రెడ్డి అద్వర్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గారి ఆదేశాల మేరకు కేంద్రం తెలంగాణ రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు నేడు తరిగొప్పుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుజ్జ సంపత్ రెడ్డి, భోత్తలపర్రె యంపిటిసి రైతు కోఆర్డినేటర్ భూక్య జూమ్ లాల్ నాయక్ తరిగొప్పుల గ్రామ సర్పంచ్ దామర ప్రభాస్ ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారామ్ సుదర్శన్ గౌడ్, తాళ్లపెల్లి పోచయ్య, మజి సర్పంచ్ సిద్ధిని మహిపాల్, భూస యాదగిరి, యాటెలి ఉప్పలయ్య, ముద్దసాని వెంకట్ రెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, చెన్నూరి సంజీవ నేతుల సత్తయ్య వివిధ గ్రామాల సర్పంచులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చిన్నారి కుటుంబానికి చేయూత

కథలాపూర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు): సిరికొండ గ్రామానికి చెందిన నవనీత దీనస్థితి గురించి సదా మీ సేవలో ఇండియన్ గల్ఫ్ సేవా సమితి గ్రూప్ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా సూరంపేట గ్రామానికి చెందిన పెంట రాజేష్



స్పందించారు. సోమవారం నవనీత కుటుంబానికి 5 వేలు రూపాయలను ఎంపిటిసి జలంధర్ ద్వారా షేక్ మదర్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం స్పందించి నవనీత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొప్పాల హైమవతి జలంధర్, తదితరులు ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com